CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 118 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : ఒంగోలు | శనివారం 3 జనవరి 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :118 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : ONGOLE | SAT 3 JANUARY 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## సోమనాథ ఆలయానికి రూ.5 కోట్ల విరాళం ఇచ్చిన ముఖేశ్ అంబానీ

- కుటుంబంతో కలిసి పరమేశ్వరుడిని దర్శించుకున్న రిలయన్స్ చైర్మన్
- ప్రత్యేక పూజలు చేసిన ముఖేశ్ అంబానీ కుటుంబం
- ప్రతి సంవత్సరం ఆరంభంలో దర్శించుకుంటున్న ముఖేశ్ కుటుంబం



**పెన్ పవర్ డెస్క్:**రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేశ్ అంబానీ గుజరాత్‌లోని సోమనాథ దేవాలయా

వివరాలు 2లో..

## శంషాబాద్‌లో కమ్ముకున్న పొగమంచు.. విశాఖ సహా 10 విమాన సర్వీసులు రద్దు

- శంషాబాద్ నుంచి వెళ్లాల్సిన విమానాలను రద్దు చేస్తూ డీజీసీఏ నిర్ణయం
- ముంబై, బెంగళూరు, కోయంబత్తూరు, కోల్‌కతా, కొచ్చి, వారణాసి, ఇండోర్, పాట్నా, గౌహతి విమానాలు రద్దు
- జాతీయ రహదారులపై దట్టమైన పొగ అలుముకోవడంతో ఢీకొన్న వాహనాలు



**పెన్ పవర్ డెస్క్:**తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతోం ది. హైదరాబాద్ నగరంలో దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో శంషాబాద్‌లోని రాజీవ్

వివరాలు 2లో..

## కోనసీమ జిల్లా కలెక్టర్ కు తప్పిన ప్రమాదం...


- కోనసీమలో బోటు రేస్ ట్రయల్ రన్‌లో అపశ్రుతి
- అదుపుతప్పి బోల్తాపడ్డ కలెక్టర్ మహేశ్ కుమార్ బోటు
- గోదావరి నీటిలో పడిపోయిన కలెక్టర్.. రక్షించిన సిబ్బంది
- లైఫ్ జాకెట్ ధరించడంతో తప్పిన పెను ప్రమాదం
- సంక్రాంతి డ్రాగన్ బోట్ ఫెస్టివల్ ఏర్పాట్ల పరిశీలనలో ఈ ఘటన



**పెన్ పవర్ డెస్క్:**అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్. మహేశ్ కుమార్‌కు శుక్రవారం ఉదయం తృటిలో పెను ప్రమాదం తప్పింది. సంక్రాంతి సంబరాల కోసం నిర్వహిస్తున్న బోటు రేస్ ట్రయల్ రన్‌లో ఆయన ప్రయాణిస్తున్న బోటు అదుపుతప్పి గోదావరిలో బోల్తా పడింది. అయితే, ఆయన లైఫ్ జాకెట్ ధరించి ఉండటంతో సురక్షితంగా బయటపడ్డారు.వివరాల్లోకి వెళితే.. ఆత్రేయపురం మండలం

వివరాలు 2లో..

## ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంచాయితీల కోసం ప్రత్యేక కమిటీ



- ఏపీ, తెలంగాణ మధ్య నదీ జలాల వివాదాల పరిష్కారానికి కేంద్రం కమిటీ
- సీడబ్ల్యూసీ చైర్మన్ నేతృత్వంలో పనిచేయనున్న నిపుణుల బృందం
- గతేడాది జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో దీనిపై నిర్ణయం
- కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-2 గడువును పొడిగించిన కేంద్రం
- పెండింగ్ ప్రాజెక్టులు, నీటి పంపిణీపై కమిటీ సమగ్ర అధ్యయనం

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య దశాబ్దకాలంగా కొనసాగుతున్న కృష్ణా, గోదావరి నదీ జలాల వివాదాల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఓ ఉన్నతస్థాయి నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తూ కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) చైర్మన్ ఈ కమిటీకి అధ్యక్షత వహిస్తారు. కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల (కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ) చైర్మన్లు, జాతీయ జల అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) చీఫ్ ఇంజినీర్‌తో పాటు ఇరు రాష్ట్రాల జలవనరుల

వివరాలు 2లో..

# దేశంలోని మొత్తం పెట్టుబడుల్లో 25.3శాతం వాటా ఏపీదే

- ఏపీ నెంబర్ వన్ అంటూ 'ఫోర్బ్స్' కథనం... మంత్రి నారా లోకేశ్ స్పందన
- 'ఫోర్బ్స్ ఇండియా' నివేదికపై స్పందించిన మంత్రి నారా లోకేశ్
- ఇదే 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అంటూ ట్వీట్
- దేశంలో పెట్టుబడుల ఆకర్షణలో ఏపీకి అగ్రస్థానం
- FY26లో 25.3 శాతం వాటాతో మొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్
- తర్వాతి స్థానాల్లో ఒడిశా, మహారాష్ట్ర ఉన్నాయని తెలిపిన ఫోర్బ్స్



**పెన్ పవర్ డెస్క్:**ప్రతిష్ఠాత్మక బిజినెస్ మ్యాగజైన్ 'ఫోర్బ్స్ ఇండియా' ప్రచురించిన ఓ కథనంపై ఏపీ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఆంధ్రప్రదేశ్ కేవలం పోటీ పడటం లేదని, అందరినీ అధిగమించి ముందుకు దూసుకెళుతోందని ఆయన పేర్కొన్నారు. భారతదేశంలో పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచిందని 'ఫోర్బ్స్ ఇండియా' తన నివేదికలో వెల్లడించింది. ఈ మేరకు బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదికను ఉటంకిస్తూ ఓ కథనం వెలువరించింది.

**ఆ కథనం ప్రకారం...**

పెట్టుబడులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే సరికొత్త చరిత్ర సృష్టించింది. 2026 ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల్లో దేశవ్యాప్తంగా వచ్చిన ప్రతిపాదిత పెట్టుబడులలో ఏకంగా 25.3% వాటాను కైవసం చేసుకుని అగ్రగామిగా నిలిచింది. ప్రముఖ ప్రభుత్వ రంగ సంస్థ బ్యాంక్ ఆఫ్ బరోడా విడుదల చేసిన తాజా నివేదిక ఈ విషయాన్ని స్పష్టం చేసింది. పెట్టుబడుల స్వీకరణలో ఒడిశా (13.1%), మహారాష్ట్ర (12.8%) వంటి పారిశ్రామిక రాష్ట్రాలను వెనక్కి నెట్టి ఏపీ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. భారతదేశ పారిశ్రామిక, పెట్టుబడుల గమనంలో కీలక మార్పు చోటుచేసుకుంటోందని, వృద్ధి ఇప్పుడు తూర్పు, దక్షిణ రాష్ట్రాల వైపు మళ్లుతోందని ఈ నివేదిక సూచిస్తోంది.

నివేదిక ప్రకారం, ఈ ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల్లో దేశవ్యాప్తంగా మొత్తం రూ.26.6 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు ప్రతిపాదనకు వచ్చాయి. ఇది గతేడాది ఇదే సమయంతో పోలిస్తే 11.5% అధికం. ఇందులో సింహభాగం, అంటే 51.2% పెట్టుబడులు కేవలం ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్రలోనే కేంద్రీకృతమయ్యాయి. ఈ మూడింటిలోనూ ఏపీ తిరుగులేని ఆధిపత్యంతో మొదటి స్థానంలో నిలవడం విశేషం.

**లోకేశ్ ఏమన్నారంటే...!**

ఈ అద్భుతమైన విజయంపై రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. "ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు ఇతరులను అందుకోవడం లేదు, వారిని దాటి ముందుకు దూసుకుపోతోంది. స్థిరమైన సంస్కరణలు, నిర్ణయాలు తీసుకోవడంలో వేగం, పెట్టుబడిదారులకు స్పష్టమైన భరోసా ఇవ్వడం వల్లే ఈ అసాధారణ ఫలితం సాధ్యమైంది. పారదర్శకమైన విధానాలతో కూడిన వాతావరణాన్ని సృష్టించడం, పరిశ్రమలకు పెద్దపీట వేయడం, చెప్పిన హామీలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంపైనే మా ప్రభుత్వం దృష్టి సారించింది" అని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పెట్టుబడిదారుల స్నేహపూర్వక పాలన, అనుమతులలో వేగం, రంగాల వారీగా ప్రత్యేక విధానాలు, మౌలిక సదుపాయాలపై భారీగా దృష్టి పెట్టడమే ఈ విజయానికి కారణమని ప్రభుత్వం విశ్లేషిస్తోంది. ముఖ్యంగా ఓడరేవులు, పారిశ్రామిక కారిడార్లు, లాజిస్టిక్స్, ఇంధన, డిజిటల్ రంగాలలో మౌలిక వసతులను బలోపేతం చేయడం కలిసొచ్చింది. దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులతో ప్రభుత్వం నిరంతరం జరుపుతున్న చర్చలు, స్థిరమైన విధానాలు, వేగవంతమైన

వివరాలు 2లో..

## చంద్రబాబు మౌనంగా ఉండడం దారుణం

- ఉపాధి హామీపై కేంద్రం కుట్ర పన్నుతోందని షర్మిల ఆరోపణ
- సీఎం చంద్రబాబు ఏమీ మాట్లాడడం లేదంటూ తీవ్ర విమర్శలు
- 'జీ రామ్ జీ' చట్టంతో రాష్ట్రంపై రూ.4,500 కోట్ల భారం పడుతుందని వెల్లడి
- మోదీ చేతిలో చంద్రబాబు తోలుబొమ్మలా మారారంటూ ఘాటు వ్యాఖ్యలు
- కొత్త చట్టాన్ని రద్దు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని కూటమికి డిమాండ్



వివరాలు 2లో..

## జోగి రమేశ్ కు మళ్లీ కస్టడీ... భార్య, కుమారుడికి నోటీసులు

- జోగి రమేశ్ కు బిగుస్తున్న కేసుల ఉచ్చు
- జోగి సోదరులను మరోసారి కస్టడీలోకి తీసుకున్న పోలీసులు
- విజయవాడ జిల్లా జైలులో ఉన్న జోగి



**పెన్ పవర్ డెస్క్:**నకిలీ మద్యం తయారీ కేసులో మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ కు సంబంధించిన దర్యాప్తు మరింత వేగం పుంజుకుంది. ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న జోగి రమేశ్, ఆయన సోదరుడు రాములును ప్రత్యేక దర్యాప్తు బృందం (SIT) మరోసారి కస్టడీలోకి తీసుకుంది. శుక్రవారం ఉదయం వారిద్దరినీ అధికారికంగా కస్టడీలోకి తీసుకున్న సిట్ అధికారులు,

వివరాలు 2లో..

## పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే గంటెల సుమన కన్నుమూత


- విశాఖ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మాజీ ఎమ్మెల్యే సుమన మృతి
- 1983లో టీడీపీ తరఫున తొలిసారి ఎమ్మెల్యేగా విజయం
- ఆమె మృతి పట్ల పలువురు నేతలు, కార్యకర్తలు సంతాపం



**పెన్ పవర్ డెస్క్:**పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ నేత గంటెల సుమన (68) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె, విశాఖపట్నంలోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆమె మృతితో పాయకరావుపేట

వివరాలు 2లో..

## సీఎం చంద్రబాబు మరో కీలక నిర్ణయం



**పెన్ పవర్ డెస్క్:**వ్యక్తుల బొమ్మ లేకుండా రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఒకరోజు పాల్గొనాలని నిర్ణయించారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీపై శుక్రవారం వర్చువల్‌గా సమీక్షా సమావేశం నిర్వహించారు. రీ సర్వే పూర్తైన గ్రామాల పరిధిలో 22 లక్షల కొత్త పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, మంత్రుల చేతుల మీదుగా

వివరాలు 2లో..

## మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ...

### తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయిన కీలక నేత



- డీజీపీ ఎదుట లొంగిపోయిన మావో నేత బర్సే దేవా
- హిడ్మా ఎన్‌కౌంటర్ తర్వాత మావోలకు భారీ ఎదురుదెబ్బ
- హిడ్మా, బర్సేలది ఒకే గ్రామం

**పెన్ పవర్ డెస్క్:**ఇప్పటికే అనేక సమస్యలను ఎదుర్కొంటున్న మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. గత కొన్ని నెలలుగా ఎదుర్కొంటున్న సమస్యలు, ఎన్‌కౌంటర్లు,

వివరాలు 2లో..

## ఆర్థిక సంక్షోభం...

### ఇరాన్‌కు వార్నింగ్ ఇచ్చిన డొనాల్డ్ ట్రంప్

- ఇరాన్‌లో నిరసనకారుల పట్ల భద్రతా దళాలు వ్యవహరిస్తున్న తీరుపై ట్రంప్ ఆగ్రహం
- శాంతియుతంగా నిరసన చేపడుతున్న వారిపై కాల్పులు జరపవద్దన్న ట్రంప్
- వారిని లక్ష్యంగా చేసుకుంటే అమెరికా చూస్తూ ఊరుకోదని హెచ్చరిక
- ట్రంప్ జోక్యంపై తీవ్రంగా స్పందించిన ఇరాన్ సుప్రీం లీడర్ సీనియర్ సలహాదారు



వివరాలు 2లో..

# దేశంలోని మొత్తం పెట్టుబడుల్లో 25.3శాతం వాటా ఏపీదే

- మొదటి పేజి తరువాయి

పాలన కారణంగా తయారీ, పునరుత్పాదక ఇంధనం, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, మౌలిక సదుపాయాల రంగాలలో భారీ పెట్టుబడులు తరలివస్తున్నాయి."వచ్చే ప్రతి పెట్టుబడి క్షేత్రస్థాయిలో ఫ్యాక్టరీలు, ఉద్యోగాలు, మన ప్రజలకు ఆర్థిక అవకాశాలుగా మారాలి. పెట్టుబడిదారులతో దీర్ఘకాలిక భాగస్వామ్యాలను నిర్మించడం, ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం కొనసాగిస్తాం" అని నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. ఈ ప్రదర్శనతో, భారతదేశ తదుపరి పారిశ్రామిక వృద్ధికి ఆంధ్రప్రదేశ్ ఒక కీలక చోదకశక్తిగా, పోటీతత్వ పాలనకు ఒక ప్రమాణికంగా తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది.

## ఎడిటర్ వ్యూ

### ఉక్కుకు ఊపిరిపోసిన బ్రహ్మప్రకాష్

భారత శాస్త్రసాంకేతిక చరిత్రలో మెటలర్జీ అనే విభాగానికి స్పష్టమైన దిశ, స్వరూపం ఇచ్చిన అరుదైన మహనీయుడు డాక్టర్ బ్రహ్మ ప్రకాష్. ఆధునిక భారత లోహ విజ్ఞానానికి పునాది వేసిన శాస్త్రవేత్తగా, పరిశోధనను పరిశ్రమలతో అనుసంధానించిన దార్శనికుడిగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచింది. 1984 జనవరి 3న ఆయన పరమపదించినప్పటికీ, భారత ఉక్కు పరిశ్రమ, లోహ పరిశోధన సంస్థలు, శాస్త్రీయ సంప్రదాయాల రూపంలో ఆయన వారసత్వం నేటికీ జీవిస్తోంది. డాక్టర్ బ్రహ్మ ప్రకాష్ 1907 ఆగస్టు 26న అప్పటి పంజాబ్ రాష్ట్రంలోని ముల్తాన్‌లో జన్మించారు. చిన్నతనం నుంచే గణితం, భౌతికశాస్త్రాల పట్ల అపూర్వమైన ఆసక్తి కనబరిచిన ఆయన, ప్రతిభావంతుడైన విద్యార్థిగా గుర్తింపు పొందారు. ఉన్నత విద్య కోసం ఇంగ్లాండ్ వెళ్లిన బ్రహ్మ ప్రకాష్, ప్రపంచ ప్రఖ్యాత కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో మెటలర్జీలో డాక్టరేట్ సాధించారు. ఆ కాలంలోనే లోహాల సూక్ష్మ నిర్మాణం, భౌతిక రసాయన లక్షణాలు, పారిశ్రామిక వినియోగాలపై లోతైన పరిశోధనలు చేసి అంతర్జాతీయ శాస్త్రీయ వర్గాల్లో పేరు సంపాదించారు. విదేశాల్లో ఉన్నత హోదాలు, ఆకర్షణీయ అవకాశాలు ఉన్నప్పటికీ, స్వదేశ సేవే జీవిత లక్ష్యంగా బ్రహ్మ ప్రకాష్ భారత్‌కు తిరిగొచ్చారు. అప్పటి భారతదేశం పారిశ్రామికంగా వెనుకబడి ఉన్న పరిస్థితుల్లో, దేశ అభివృద్ధికి శాస్త్ర సాంకేతికతే ఆధారమని ఆయన గట్టిగా విశ్వసించారు. ముఖ్యంగా ఉక్కు, లోహ పరిశ్రమలు లేకుండా మౌలిక వసతుల నిర్మాణం, రక్షణ రంగం, యంత్ర పరిశ్రమలు అభివృద్ధి సాధ్యం కాదని ఆయన స్పష్టంగా గ్రహించారు. ఈ దృక్పథమే ఆయన జీవిత కార్యాచరణకు మార్గదర్శకంగా నిలిచింది. 1950లలో భారత ప్రభుత్వం స్థాపించిన నేషనల్ మెటలర్జికల్ లాబొరేటరీ (ఎన్ఎంఎల్)కు తొలి డైరెక్టర్‌గా డాక్టర్ బ్రహ్మ ప్రకాష్ నియమితులయ్యారు. జంషెడ్‌పూర్ కేంద్రంగా పనిచేసిన ఈ సంస్థ ఆయన నాయకత్వంలో దేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక పరిశోధనా కేంద్రంగా ఎదిగింది. ఉక్కు, అల్యూమినియం, తామ్రం, మిశ్రమ లోహాలపై విస్తృత పరిశోధనలు చేపట్టి, దేశీయ పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎన్ఎంఎల్ అందించింది. అప్పటివరకు విదేశాలపై ఆధారపడిన ఉక్కు తయారీ సాంకేతికతలో స్వావలంబన దిశగా భారత్ ముందడుగు వేయడంలో బ్రహ్మ ప్రకాష్ కీలక పాత్ర పోషించారు. ఉక్కు పరిశ్రమ అభివృద్ధిలో ఆయన కృషి గణనీయమైనది. భిలాయ్, దుర్గాపూర్, రూర్కెలా వంటి ప్రభుత్వ రంగ ఉక్కు కర్మాగారాలకు అవసరమైన లోహ సాంకేతిక సూచనలు, పరిశోధన ఫలితాలు ఎన్ఎంఎల్ ద్వారా అందాయి. లోహాల నాణ్యత పెంపు, వ్యయ తగ్గింపు, దేశీయ ముడి పదార్థాల వినియోగంపై ఆయన చేసిన అధ్యయనాలు పారిశ్రామిక ఉత్పత్తిని గణనీయంగా పెంచాయి. ఈ కారణంగా బ్రహ్మ ప్రకాష్‌ను "ఉక్కుకు ఊపిరిపోసిన శాస్త్రవేత్త"గా అభివర్ణిస్తారు. డాక్టర్ బ్రహ్మ ప్రకాష్ శాస్త్రవేత్తగా మాత్రమే కాకుండా, విజనరీ నిర్వాహకుడిగా కూడా ప్రత్యేక గుర్తింపు పొందారు. పరిశోధన ప్రయోగశాలలకే పరిమితం కాకుండా, పరిశ్రమలు, ప్రభుత్వ విధానాలతో అనుసంధానమవ్వాలన్నది ఆయన నమ్మకం. "శాస్త్రం ప్రజల జీవితాలను మార్చగలగాలి" అనే సిద్ధాంతాన్ని ఆయన తన జీవితమంతా అమలు చేశారు. రక్షణ రంగం, అణుశక్తి కార్యక్రమాలు, భారీ యంత్ర పరిశ్రమలకు అవసరమైన ప్రత్యేక లోహాల అభివృద్ధిలో ఆయన మార్గదర్శకత్వం కీలకంగా నిలిచింది. అంతర్జాతీయ స్థాయిలో కూడా డాక్టర్ బ్రహ్మ ప్రకాష్‌కు విశేష గుర్తింపు లభించింది. యునెస్కో, ఐక్యరాజ్యసమితి వంటి సంస్థల శాస్త్రీయ కమిటీల్లో సభ్యుడిగా పనిచేశారు. ఆసియా, ఆఫ్రికా దేశాల్లో మెటలర్జీ అభివృద్ధిపై సలహాదారుడిగా వ్యవహరించారు. అనేక అంతర్జాతీయ జర్నల్స్‌లో ఆయన ప్రచురించిన పరిశోధనా పత్రాలు భారత శాస్త్రీయ ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేశాయి. భారత ప్రభుత్వం ఆయన సేవలను గౌరవిస్తూ 1958లో "పద్మభూషణ్" పురస్కారాన్ని ప్రదానం చేసింది. ఇది ఒక వ్యక్తికి ఇచ్చిన గౌరవమే కాకుండా, భారత మెటలర్జీ రంగానికి లభించిన గుర్తింపుగా భావించాలి. అంతేకాకుండా, దేశవిదేశాల అనేక విశ్వవిద్యాలయాలు ఆయనకు గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేశాయి. వినయం, క్రమశిక్షణ, దేశభక్తి డాక్టర్ బ్రహ్మ ప్రకాష్ జీవితంలోని ప్రధాన లక్షణాలు. యువ శాస్త్రవేత్తలను ప్రోత్సహించడం, పరిశోధనలో నాణ్యతకు రాజీ పడకపోవడం ఆయన నిత్యకర్తవ్యంగా భావించారు. ఆయన శిక్షణ పొందిన అనేక మంది శాస్త్రవేత్తలు తరువాత కాలంలో సీఎస్ఐఆర్, రక్షణ పరిశోధనా సంస్థలు, విశ్వవిద్యాలయాల్లో కీలక బాధ్యతలు చేపట్టి దేశానికి సేవలందించారు. 1984 జనవరి 3న డాక్టర్ బ్రహ్మ ప్రకాష్ కన్నుమూయడంతో ఒక మహనీయుడి శారీరక జీవితం ముగిసినా, ఆయన ఆలోచనలు, నిర్మించిన సంస్థలు, శాస్త్రీయ సంప్రదాయం ఇంకా జీవించి ఉన్నాయి. నేషనల్ మెటలర్జికల్ లాబొరేటరీ, భారత ఉక్కు పరిశ్రమలో సాధించిన సాంకేతిక స్వావలంబన, పరిశోధన పరిశ్రమల అనుసంధానం? ఇవి అన్నీ ఆయన అందించిన చిరస్థాయి కానుకలు. ఈ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బ్రహ్మ ప్రకాష్‌ను స్మరించుకోవడం అంటే కేవలం ఒక శాస్త్రవేత్తను తలుచుకోవడం కాదు; శాస్త్రాన్ని దేశాభివృద్ధికి అంకితం చేయాలన్న ఉన్నత ఆదర్శాన్ని గుర్తు చేసుకోవడమే. ఆయన జీవితం నేటి తరానికి స్పష్టమైన సందేశం ఇస్తుంది. శాస్త్రం జ్ఞానానికే కాదు, జాతి భవిష్యత్తుకు బలమైన పునాది కావాలి.

## సీఎం చంద్రబాబు మరో కీలక నిర్ణయం

- మొదటి పేజి తరువాయి

పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ జరిగింది. 9వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. కాగా, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భూహక్కుపత్రాల్లో మాజీ సీఎం జగన్ ఫొటోను తొలగించి గతంలో మాదిరిగానే ప్రభుత్వ రాజముద్రతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేయాలని నిర్ణయించింది. మ్యుటేషన్ పూర్తయిన వారికి ఇవ్వడం ప్రారంభించారు. ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాలు జిల్లాకు ఇప్పటివరకు 1.50 లక్షలు వచ్చాయి. తప్పులు లేకుండా ఆ వివరాలను వెబ్‌ల్యాండ్‌లో సరిపోల్చుతున్నారు. తొలుత 90 వేల పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు డీఆర్వో సీతారామమూర్తి తెలిపారు.

## చంద్రబాబు మౌనంగా ఉండడం దారుణం

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వంపైనా, కేంద్రంలోని ఎన్డీయే సర్కారుపైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై (NREGA) కేంద్రం కుట్రలు చేస్తుంటే, సీఎం చంద్రబాబు మౌనంగా ఉండటం దారుణమని ఆమె మండిపడ్డారు. బీజేపీ తెస్తున్న నల్ల చట్టాలకు రాష్ట్ర ప్రభుత్వం చప్పట్లు కొట్టడం అత్యంత సిగ్గుచేటని విమర్శించారు.షర్మిల మాట్లాడుతూ, "గ్రామీణ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఉపాధి హామీ పథకం ఊతమిచ్చింది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో దేశంలోనే తొలి జాబ్ కార్డును మన రాష్ట్రంలోనే అందించాం. ఈ పథకం ద్వారా ఏటా 80 లక్షల మంది పేదలకు ఉపాధి హక్కుగా మారింది" అని వెల్లడించారు. దేశంలోనే ఈ పథకాన్ని సమర్థంగా వినియోగించుకుంటున్న రాష్ట్రాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉందని తెలిసినా, కేంద్రం 'జీ రామ్ జీ' పేరుతో కొత్త చట్టం తీసుకొచ్చి దానికి గండి కొడుతోందని ఆరోపించారు. ఈ అక్రమ చట్టంతో రాష్ట్రంపై ఏటా రూ.4,500 కోట్ల భారం పడుతుందని, ఈ నిజాన్ని తెలిసి కూడా చంద్రబాబు ఏమీ మాట్లాడకుండా ఉండడం బాధాకరమన్నారు.

"గోరుచుట్టుపై రోకలి పోటులా ఈ కొత్త చట్టం మారింది. ఇప్పటికే ప్రతినెలా జీతాలు ఇవ్వడానికే అప్పులు చేసే ప్రభుత్వం, ఈ పథకానికి అవసరమైన 40 శాతం నిధులను ఎక్కడి నుంచి తెస్తుంది?" అని షర్మిల ప్రశ్నించారు. నిరుద్యోగంలో నంబర్ వన్‌గా ఉన్న రాష్ట్రంలో ఉపాధికి ఉరి పెడుతుంటే ప్రజలకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. "మీరు రాష్ట్రానికి ముఖ్యమంత్రా లేక మోదీ చేతిలో తోలుబొమ్మనా?" అని చంద్రబాబును ఉద్దేశించి ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు.
ఉపాధి హామీ పథకానికి ఊపిరి తీస్తున్న 'జీ రామ్ జీ' చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కూటమి పార్టీలను ఆమె కోరారు. పాత నరేగా చట్టాన్ని పునరుద్ధరించేలా బేషరతుగా మద్దతు పలకాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, కూటమి పార్టీల నిర్లక్ష్యాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఎండగడుతుందని షర్మిల హెచ్చరించారు.

## ఆర్థిక సంక్షోభం...

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఇరాన్‌లో నిరసనకారులపై అక్కడి భద్రతా దళాలు వ్యవహరిస్తున్న తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన చేపడుతున్న వారిపై కాల్పులు జరపవద్దని, అలాంటి వారిని అమెరికా కాపాడుతుందని అన్నారు.శాంతియుతంగా ఆందోళన జరుపుతున్న వారిని లక్ష్యంగా చేసుకుంటే అమెరికా చూస్తూ ఊరుకోదని ఆయన అన్నారు. అమెరికా అన్నింటికీ సిద్ధంగా ఉందని ఆయన అన్నారు.ట్రంప్ హెచ్చరికలను ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ సీనియర్ సలహాదారుడు అలీ లారిజాని తిప్పికొట్టారు. ఈ వ్యవహారంలో అమెరికా జోక్యం అవసరం లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. అమెరికా జోక్యం చేసుకుంటే ఆ ప్రాంతమంతా ఘర్షణలకు దారితీస్తుందని వ్యాఖ్యానించారు. తమ జాతీయ భద్రత రెడ్ లైన్ వంటిదని, దీనిని పరీక్షించాలనుకోవడం సాహసమే అవుతుందని అన్నారు. దేశంలో ధరలు
పెరగడంతో పాటు కరెన్సీ విలువ పడిపోయింది. ఇరాన్ ఆర్థిక పరిస్థితి క్షీణించింది. దీంతో దేశంలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. పలు ప్రాంతాల్లో నిరసనకారులు పోలీసుల కార్లకు నిప్పంటించారు. పలు ప్రాంతాల్లో భద్రతా దళాలు కాల్పులు జరపడంతో పలువురు ప్రాణాలు కోల్పోగా, అనేకమంది గాయపడ్డారు.

## సోమనాథ ఆలయానికి రూ.5 కోట్ల విరాళం ఇచ్చిన ముఖేశ్ అంబానీ

- మొదటి పేజి తరువాయి

నికి రూ.5 కోట్ల విరాళం అందజేశారు. ముఖేశ్ అంబానీ శుక్రవారం తన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాన్ని సందర్శించారు. అక్కడ జ్యోతిర్లింగ స్వరూపుడైన పరమేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముఖేశ్ అంబానీతో పాటు ఆయన భార్య నీతా అంబానీ, కుమారుడు అనంత్ అంబానీ కూడా సోమనాథ్ ఆలయాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ వారు ఆలయానికి చేరుకున్నారు. అంబానీ కుటుంబం ప్రతి సంవత్సరం ఆరంభంలో సోమనాథ్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేస్తోంది. గత సంవత్సరం కూడా వారు ఆ పరమేశ్వరుడిని దర్శించుకున్నారు.

## పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే గంటెల సుమన కన్నుమూత

- మొదటి పేజి తరువాయి

నియోజకవర్గంలో విషాదఛాయలు అలుముకున్నాయి.
గంటెల సుమన 1983లో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఆవిర్భావం తర్వాత జరిగిన ఎన్నికల్లో పాయకరావుపేట (ఎస్సీ రిజర్వ్‌డ్) నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. తన పదవీకాలంలో 1984లో నక్కపల్లిలో బాలికల కోసం గురుకుల పాఠశాల ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషించారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి అదే స్థానం నుంచి రెండుసార్లు పోటీ చేసి ఓటమి చెందారు. అనంతరం రాజకీయాలకు దూరంగా ఉన్న ఆమె, ప్రస్తుతం టీడీపీలోనే కొనసాగుతున్నారు. సుమన మరణ వార్త తెలియగానే పలువురు రాజకీయ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రజల సందర్శనార్థం ఆమె భౌతికకాయాన్ని విశాఖ అక్కయ్యపాలెంలోని ప్రియదర్శిని వృద్ధాశ్రమంలో ఉంచారు. ఆమె స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## జోగి రమేశ్ కు మళ్లీ కస్టడీ... భార్య, కుమారుడికి నోటీసులు

- మొదటి పేజి తరువాయి

మూడు రోజుల పాటు లోతైన విచారణ చేపట్టనున్నారు.
ఇబ్రహీంపట్నం ప్రాంతంలో నకిలీ మద్యం తయారీ, సరఫరాకు సంబంధించిన కేసులో ఇప్పటికే జోగి బ్రదర్స్‌ను సిట్ అధికారులు ఒకసారి ప్రశ్నించిన విషయం తెలిసిందే. అయితే అప్పటి విచారణలో వెలుగులోకి రాని కీలక అంశాలు, మరికొందరు వ్యక్తులతో ఉన్న సంబంధాలు, నిధుల లావాదేవీలపై స్పష్టత కోసం రెండోసారి కస్టడీ అవసరమని అధికారులు భావించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం జోగి రమేశ్, రాములు ఇద్దరూ రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు.ఈ కేసుకు సంబంధించి మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. జోగి కుటుంబ సభ్యులకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. జోగి రమేశ్ అరెస్టు సమయంలో విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లిన సందర్భంలో అక్కడ జరిగిన ఘటనలపై నమోదు చేసిన కేసులో భాగంగా, ఆయన భార్యతో పాటు కుమారుడికి సీఆర్‌పీసీ 41ఏ కింద నోటీసులు అందజేశారు. ఆసుపత్రిలో అద్దాలు ధ్వంసం చేయడం, పోలీసుల విధులకు ఆటంకం కలిగించారనే ఆరోపణలతో ఈ కేసు నమోదు అయ్యింది.మరోవైపు, నకిలీ మద్యం కుంభకోణం కేసులో నిందితుల రిమాండ్ వ్యవధి కూడా పొడిగించారు. ఈరోజు రిమాండ్ గడువు ముగియడంతో నిందితులను విజయవాడ జిల్లా జైలు నుంచి కోర్టుకు తరలించారు. వాదనలు విన్న న్యాయస్థానం ఈ నెల 16వ తేదీ వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అనంతరం నిందితులను తిరిగి జిల్లా జైలుకు తరలించారు.

## ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంచాయితీల కోసం ప్రత్యేక కమిటీ

- మొదటి పేజి తరువాయి

శాఖల ఉన్నతాధికారులు ఇందులో సభ్యులుగా ఉంటారు.గతేడాది జులైలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఈ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. ఆ సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని చర్చించారు. ఇటీవల డిసెంబర్‌లో తెలంగాణ ప్రభుత్వం తమ ప్రతినిధులను నామినేట్ చేయడంతో కమిటీ ఏర్పాటు ప్రక్రియ వేగవంతమైంది.ఇరు రాష్ట్రాల మధ్య నీటిని సమానంగా పంచడం, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, కొత్త ప్రతిపాదనలు వంటి కీలక అంశాలపై ఈ కమిటీ సమగ్రంగా అధ్యయనం చేసి, పరిష్కార మార్గాలను సూచిస్తుంది. ఇదే సమయంలో, కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-2 (కేడబ్ల్యూడీటీ-2) గడువును కూడా కేంద్రం 2026 జులై వరకు పొడిగించింది.

## శంషాబాద్‌లో కమ్ముకున్న పొగమంచు.. విశాఖ సహా 10 విమాన సర్వీసులు రద్దు

- మొదటి పేజి తరువాయి

గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వెళ్లాల్సిన 10 విమానాలను రద్దు చేశారు. ప్రతికూల వాతావరణం కారణంగా విశాఖపట్నంతో పాటు ముంబై, బెంగళూరు, కోయంబత్తూరు, కోల్‌కతా, కొచ్చి, వారణాసి, ఇండోర్, పాట్నా, గౌహతి వెళ్లవలసిన విమాన సర్వీసులను రద్దు చేస్తూ డీజీసీఏ నిర్ణయం తీసుకుంది.తెలంగాణలోని పలు ప్రాంతాల్లో రెండు మూడు రోజులుగా పొగమంచు కమ్ముకుంటోంది. ఈరోజు హైదరాబాద్-విజయవాడ, హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారులపై కూడా దట్టమైన పొగ మంచు అలుముకోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పొగమంచు కారణంగా హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారిపై పలు వాహనాలు పరస్పరం ఢీకొన్నాయి. శంషాబాద్ నుంచి సుమారు 10 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది.

## కోనసీమ జిల్లా కలెక్టర్ కు తప్పిన ప్రమాదం...

- మొదటి పేజి తరువాయి

పులిదిండి వద్ద సంక్రాంతి సందర్భంగా 'సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ డ్రాగన్ బోట్ ఫెస్టివల్' నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించేందుకు వెళ్లిన కలెక్టర్ మహేశ్ కుమార్, ట్రయల్ రన్‌లో భాగంగా స్వయంగా ఒక కయాక్‌ను నడిపారు. ఈ క్రమంలో బోటు అదుపుతప్పి బోల్తా కొట్టడంతో ఆయన నీటిలో పడిపోయారు.
వెంటనే అప్రమత్తమైన గజ ఈతగాళ్లు, సహాయక సిబ్బంది మరో బోటులో ఆయన వద్దకు చేరుకుని సురక్షితంగా ఒడ్డుకు తీసుకొచ్చారు. ఈ ఘటనతో అధికారులు, స్థానికులు కాసేపు ఆందోళనకు గురైనప్పటికీ, కలెక్టర్ క్షేమంగా ఉండటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కాగా, డ్రాగన్ బోట్ ఫెస్టివల్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ మీనా, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కూడా పాల్గొన్నారు. ఈ ఘటన అనంతరం ట్రయల్ రన్‌ను యథావిధిగా కొనసాగించారు. జనవరి 11 నుంచి 13 వరకు ఈ బోటింగ్ పోటీలు జరగనున్నాయి.

## మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ...

- మొదటి పేజి తరువాయి

నేతల ఆరోగ్య సమస్యలు, అంతర్గత గ్రూపు సమస్యలు ఇప్పటికే పార్టీని బలహీనపరి చాయి. ఈ సంక్షోభంలో మరో కీలక మావోయిస్టు నేత బర్సే దేవా ఈ రోజు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో పోలీసుల ఎదుట లొంగిపోయారు.బర్సే దేవా మావోయిస్టు గెరిల్లా లిబరేషన్ ఆర్మీ చీఫ్‌గా పనిచేస్తూ, పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్న నేత. ముఖ్యంగా ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కీలక నేత హిడ్మా మరణించిన తర్వాత, పార్టీకి అవసరమైన ఆయుధాలు, వ్యూహాలు, రక్షణ కార్యకలాపాలన్నింటిని బర్సే దేవా చూసుకుంటున్నారని పోలీసులు తెలిపారు. బర్సే దేవా, హిడ్మా ఒకే గ్రామానికి చెందినవారని, దీంతో మావోయిస్టు పార్టీలో ఆయన పాత్ర మరింత కీలకమని విశ్లేషకులు చెబుతున్నారు.పోలీసులకి లొంగిన తర్వాత, బర్సే దేవా దగ్గర మౌంటెన్ ఎల్ఎంజీని స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఆయన పర్యవేక్షించిన మిలిటరీ ఆపరేషనల్ కమాండ్ సభ్యులు కూడా పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ పరిణామంతో, మావోయిస్టు పార్టీకి కీలకంగా నిలిచిన నాయకత్వ వ్యవస్థలో పెద్ద గ్యాప్ ఏర్పడింది.
రేపు బర్సే దేవాను మీడియా ముందు ఉంచి, ఆయన లొంగిపోవడంలో వచ్చే ప్రాముఖ్యత, స్వాధీనం చేసిన ఆయుధాల వివరాలు, మిలిటరీ ఆపరేషనల్ కమాండ్ సభ్యుల గురించి డీజీపీ శివధర్ రెడ్డి అధికారికంగా వివరించనున్నారు. ఈ సంఘటన తెలంగాణలోని మావోయిస్టు ఉద్యమానికి పెద్ద దెబ్బగా భావిస్తున్నారు. గతంలో, అనేక మంది కీలక నేతలు ఎన్‌కౌంటర్‌లో మరణించడం, ఆరోగ్య సమస్యలు, పార్టీ అంతర్గత విభజనలు వంటి కారణాలతో ఇప్పటికే ఎంతోమంది సరెండర్ అయ్యారు. తాజాగా బర్సే దేవా కూడా పోలీసుల ఎదుట లొంగిపోయిన తరువాత, పార్టీ వ్యూహాలపై తీవ్ర ప్రభావం పడుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. మావోయిస్టు ఉద్యమం ఇప్పటి వరకు చూసుకున్న వ్యూహాలను సరిచూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడినట్లు తెలుస్తోంది.



## మందు బాబులకు అడ్డగా...

# బాలికల వసతి గృహం

- మద్యం మత్తులో... రాళ్ళతో అద్దాల పై దాడి
- ప్రారంభానికి నోచుకోని బాలికల వసతి గృహం
- కొన్నేళ్లుగా నిరుపయోగంగా
- ఉంచిన గత ప్రభుత్వం
- బాలికలకు తప్పని అవస్థలు
- పుల్లల చెరువులో విద్యకు దూరమవుతున్న వైనం
- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న మందుబాబులు,ఆకతాయిలు

**పుల్లల చెరువు పెన్ పవర్ జనవరి 2**

పుల్లల చెరువు మండలంలోని పలు గ్రామాలకు చెందిన బాలికలకు ఉన్నత విద్య నిమిత్తం స్థానికంగా హాస్టల్ సౌకర్యంలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లలేక, స్థానికంగా ప్రవేశాలు దొరక్క అవస్థలు పడుతున్నారు. గ్రామాల్లో పేద కుటుంబాలకు చెందిన పలువురు జీవనోపాధి నిమిత్తం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తుంటారు. ఈక్రమంలో తమ పిల్లల్ని హాస్టల్‌లో చేర్చేందుకు పుల్లల చెరువులోని కేజీబీవీ పాఠశాల హాస్టల్‌లో అవకాశం కోసం పడరాని పాట్లు పడుతున్నారు. పుల్లల చెరువు కేజీబీవీ పాఠశాలలో అడ్మిషన్లు రాక ప్రవేశం దొరక్క ఏం





చేయాలో పాలుపోక తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాలకు చెందిన బాలికలకు పూర్తిస్థాయి సౌకర్యాలతో విద్యాభివృద్ధి అం దించాలనే ధ్యేయంతో 2018లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం బాలికలు ఉండేందుకు పుల్లల చెరువుకు బాలికల వసతి గృహం మంజూరు చేసింది. ఎస్టీ, బీసీ హాస్టల్ మధ్యలో జగనన్న కాలనీ సమీపంలో ఏర్పాటుచేస్తే, అందులోఉంటూ జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకునేందుకు బాలికలకు రక్షణగా ఉంటుందని భావించారు. ఈక్రమంలో అధికారులు జగనన్న కాలనీ సమీపంలో భవన నిర్మాణం చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్(ఏపీఈడబ్ల్యూఐసీ) నేతృత్వంలో దాదాపు కోటిన్నర వ్యయంతో మంజూరు కాగా, గుత్తేదారు పనులు ప్రారంభించి ఎట్టకేలకు 2021- 22 సంవత్సరంలో పూర్తిచేశారు.అయితే, వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంతో బాలికల వసతి గృహం మూడేళ్ళుగా ప్రారంభానికి నోచుకోలేదు. ఈ విద్యా సంవత్సరంలోనైనా వి నియోగంలోకి వస్తుందన్న తల్లిదండ్రుల ఆశలు అడిఆశలుగానే మిగిలిపోయాయి. ఈ హాస్టల్ ఆకతాయిలకు, మందు బాబులకు అడ్డగా మారింది. మందు బాబులు,ఆకతాయిలు హాస్టల్ కిటికీల అద్దాలను రాళ్ళతో పగల గొడుతున్నారు. అంతే కాకుండా అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నా వారి పై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# పెన్ పవర్ ప్రకాశం

## రాజముద్రన్న పాసుపుస్తకాలు పంపిణీ చేసిన

# మంత్రి స్వామి, కలెక్టర్ రాజాబాబు





**పొన్నలూరు, పెన్ పవర్ జనవరి 2**

మండలంలోని వెల్లటూరు గ్రామంలో శుక్రవారం పట్టాదారు పాసు పుస్తకాలు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ రాజాబాబు పంపిణీ చేశారు. మంత్రి స్వామి మాట్లాడుతూ రైతులకు రాజ ముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు కి దక్కుతుందని ఆయన అన్నారు. పట్టాదారు పాసు పుస్తకంలో ఉన్న క్యూఆర్ కోడ్లు స్కాన్ చేసినట్లయితే వివరాలు, రైతు ఫోటో తెలుపుతుందని తెలిపారు. గత ప్రభుత్వం తమ ఫోటోలతో పాస్ పుస్తకాలు, పొలాల్లో సర్వే రాళ్లు వేశారని తెలిపారు. ఎవరికి భూమి ఉందో వారికి హక్కు కలిగే విధానం కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ఇనామి, చుక్కల భూములు సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని అన్నారు.రెవిన్యూ సమస్యల పరిస్కారానికి రెవిన్యూ క్లినిక్లను నిర్వహిస్తున్నామని అన్నారు.సంక్షేమ పథకాలు కుల,మతాలకు సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అన్నదాత సుఖీభవ క్రింద రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తున్నామని అన్నారు. కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ ప్రభుత్వం రాజముద్ర వేసి పాసుపుస్తకం పంపిణీ చేస్తుందని అది వారి హక్కుగా ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం రైతులకు సబ్సిడీ క్రింద వ్యవసాయ పనిముట్లను యంత్రాలను యంత్రంపరికరాలను అందిస్తుందని అన్నారు. రైతు సంక్షేమమే ద్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.22ఏ నిషేధ జాభితాలలోని అయిదు రకాల భూములను తొలగించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ హిమవంశి, తహాసిల్దార్ పుల్లారావు, ఎంపీడీవో డాక్టర్ పి సుజాత, ఏఎంసీ చైర్మన్ కర్ణ తిరుపతమ్మ, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కర్ణ కోటిరెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మండల టిడిపి నాయకులు మన్యం రమణయ్య, మండవ ప్రసాద్, గుమ్మల్ల వెంకట్రావు, మండవ మురళీమోహన్, మన్నెం మల్లికార్జునరావు, దాసరి కృష్ణారావు పల్లపోతు రమేష్ పల్లపోతు ప్రసాద్ రమణారెడ్డి, రాఘవరెడ్డి, పిల్లి వెంకట నారాయణ రెడ్డి, పసల రమణయ్య, జనసేన సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్,మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పాడి పరిశ్రమల అభివృద్ధే లక్ష్యంగా

# గోకులాల నిర్మాణం..

- పాడి, పంటల అభివృద్దే దేశాభివృద్ధి...
- గోకులం పథకం కింద షెడ్ల నిర్మాణానికి పశువుల పెంపకందార్లకు 90శాతం, గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకందార్లకు 70 శాతం చొప్పున రాయితీలు..
- ఉపాధి హామీ పథకం కింద రాయితీ..
- రూ.2 లక్షలతో నిర్మించనున్న గోకులానికి భూమి పూజ
- శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 2**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాడిరైతుల సంక్షేమాభివృద్ధి కోసం చర్యలు చేపట్టిందని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. గిద్దలూరు మండలం, కంచిపల్లె పంచాయతీ, రాజుపేట గ్రామంలో కాకర్ల రంగయ్య అనే రైతు ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 2 లక్షలతో నిర్మించనున్న గోకులం షెడ్డు భూమి పూజ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై గోకులం షెడ్డుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మినీ గోకులం షెడ్ల మంజూరుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, గత వైసీపీ పరిపాలనలో గోకులం షెడ్లను పూర్తిగా విస్మరించిం దన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మరలా అధికారంలోకి రావడంతో వాటికి పూర్వవైభవం తెచ్చేందుకు అడుగులు వేస్తోందన్నారు. గ్రామాల్లో పశుపోషణ, కోళ్లు, గొర్రెలు, మేకలు పెంపకానికి మెరుగైన వసతి కల్పిస్తూ, పెంపకందార్లను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పశువుల నివాసానికి కొద్దిపాటి స్థలం ఉంటే మినీగోకులం పేరిట షెడ్లు నిర్మించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. పాడి రైతులు అందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 90 శాతం సబ్సిటీ తో ప్రభుత్వం అందించే ఈ పథకాన్ని ఆర్హులైన ప్రతి ఒక్క పాడి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశు వుల షెడ్ల నిర్మాణానికి రైతులు సహకరించి తద్వారా పశువుల పెంపకం అభివృద్ధితో దేశాభివృద్ధికి తోడ్పడాలన్నారు. పశు సంవర్ధక శాఖ, జాతీయ లైఫ్ స్టాక్ మిషన్ ఆధ్వర్యంలో ఔత్సాహిక రైతులకు, పశువుల పెంపకం దారులకు నిరుద్యోగులకు ప్రోత్సాహంగా ప్రభుత్వము అనేక రుణాలు అందజేస్తుందన్నారు. వీటిని ప్రతీ ఒక్క పశువుల పెంపకం రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సన్న ,చిన్నకారు రైతులు రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలు ఇచ్చే ఆర్థిక రుణాలను అంది పుచ్చుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడి రుణాల పై అవగాహన కలిగి ఉండాలన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సన్న, చిన్న, కారు రైతులకు ప్రోత్సాహకరమైన ఋణాలు అందుబాటులో ఉన్నాయి అని వాటిపై అవగహన పెంచుకొని ఋణాలను పొందాలని తద్వారా వ్యాపారాభివృద్ధి చేసుకొని ఆర్థికంగా ఎదగాలని రైతులకు పిలుపు నిచ్చారు. రైతులకు, ఋణాల పై అవగహన, వాటి లబ్ధిపై, వాటిని పొందే విధానంపై బ్యాంకర్స్,, అగ్రికల్చర్, ఇతర ప్రభుత్వ అధికారులు కలిసి ప్రతీ నెల ఒక సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు, ముఖ్యంగా పశువుల పెంపకం దారులకు ఋణాలను అందించే భాద్యత మీ పై ఉందని పశు సంవర్ధక శాఖ అధికారులకు ఆదేశించారు. అలాగే ఆధునిక ప్రపంచంలో వ్యాపారంలో పోటీ పడాలంటే ఆధునిక టెక్నాలజీ జోడించి వ్యాపారం చేస్తే ఆర్థిక ఫలాలు లాభాలు అంది పుచ్చుకోవచ్చని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, ఎంపీడీఓ సీతారామయ్య, ఏ పి ఓ శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, స్థానిక నాయకులు దప్పిలి శ్రీనివాసరెడ్డి, సూర్య నారాయణ రెడ్డి, మండల నాయకులు నంది శ్రీను, సొసైటీ బ్యాంకు చైర్మన్ ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, సర్పంచులు మాజీ సర్పంచులు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## రైతులకు సరికొత్తగా


# పట్టాదారు పాసుపుస్తకాలు

- ఉలవపాడు మండలం చాగొల్లు సభలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి
- 660 మంది రైతులకు పాసు పుస్తకాల పంపిణీ
- రైతులను ఇబ్బంది పెట్టకుండా పనిచేయాలని అధికారులకు ఆదేశం
- జగన్ రీ సర్వే తప్పులను సరిచేస్తున్నామని వెల్లడి

**ఉలవపాడు పెన్ పవర్, జనవరి 2:**



గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనుభవం లేని నిర్ణయాలు తీసుకున్నందువల్ల రాష్ట్రవ్యాప్తంగా రైతులు అనేక భూ సమస్యలు ఎదుర్కొంటున్నారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ తప్పులన్నీ ఒక్కొక్కటిగా సరిచేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సరికొత్తగా ముద్రించిన పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం, ఉలవపాడు మండలం చాగొల్లులో శుక్రవారం జరిగింది. స్థానిక సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే పాల్గొని 660 మంది రైతుల చేతికి పాసు పుస్తకాలు అందించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం అందిస్తున్న పాసుపుస్తకాలలో ఇంకా అనేక తప్పులు కనిపిస్తున్నాయని, రెవిన్యూ అధికారులు ప్రతిరోజు కొంతమంది రైతులను పిలిపించుకుని వారి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఆఫీసుకు వచ్చాం, సాయంత్రానికి వెళ్ళాం అన్నట్టు సిబ్బంది వ్యవహరిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఇప్పుడున్న సమస్యలన్నీ జగన్ హయాంలో చేసిన రీసర్వే వల్లే వచ్చాయని ఎమ్మెల్యే విమర్శించారు. అనుభవం లేని వ్యక్తి ముఖ్యమంత్రి అయితే ఇలాంటి పొరపాట్లే జరుగుతాయని, చివరకు ప్రజల ఆస్తులకు సంబంధించిన పాస్ పుస్తకాలపై జగన్మోహన్ రెడ్డి వికృతచేష్టలతో తన ఫోటో వేసుకున్నాడని అన్నారు. రైతుల సమస్యలపై ప్రధానంగా స్థానిక వీఆర్వోలు బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు సూచించారు. గ్రామస్థాయిలోనే సమస్యను పరిష్కరించేలా బాధ్యత తీసుకోవాలన్నారు. రైతులు కూడా అందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గుట్టలుగా పేరుకుపోయిన రెవెన్యూ అర్జీలను ఒక్కొక్కటిగా పరిష్కరించి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అధికారులను ఎమ్మెల్యే కోరారు. ఇక రైతులు, వారి కుటుంబాల పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. 2014లో పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన సంగతిని గుర్తు చేశారు. అలాగే గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం, అన్నదాత సుఖీభవ పథకం కింద రైతు కుటుంబానికి 20వేల చొప్పున సాయం అందిస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో చెరువులు, పంట కాలువల రిపేర్లకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలపై ప్రజలు అర్జీల రూపంలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు దృష్టికి తీసుకురాగా, అవన్నీ పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో బి సురేష్, డిప్యూటీ తహసిల్దార్ సి.హెచ్ పద్మావతి, మండల అగ్రికల్చర్ అధికారి విజయకుమార్ మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# వీరం రెడ్డి వీర రాఘవ రెడ్డికి కన్నీటి వీడ్కోలు

## అంత్యక్రియల కార్యక్రమాల్లో పాల్గొన్న గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి

## ఆయన సోదరులు కృష్ణ కిషోర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సంజీవరెడ్డి తదితర బంధుమిత్రులు.

**కొమరోలు పెన్ పవర్ జనవరి 2**

కొమరోలు మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్, మాజీ జెడ్పీటిసి సభ్యులు వీరం రెడ్డి రాఘవరెడ్డి భౌతికకాయానికి శుక్రవారం కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు కన్నీటి వీడ్కోలు పలికి అంత్యక్రియలు నిర్వహించారు. కొమరోలు మండలం గోపాని పల్లి గ్రామానికి చెందిన వీరం రెడ్డి వీర రాఘవరెడ్డి (86) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం ఉదయం ఆయన స్వగృహంలో తుది శ్వాస విడిచారు .దీనితో వీరం రెడ్డి, ముత్తుముల కుటుంబాలలో విషాదఛాయలు అలుముకున్నాయి. గురువారం రాఘవరెడ్డి మృతదేహంపై గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆయన సోదరులు కృష్ణ కిషోర్ రెడ్డి, సంజీవరెడ్డి, బద్వేలు మాజీ శాసన సభ్యురాలు విజయమ్మ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు .కాగా రాఘవరెడ్డి భౌతికాయానికి శుక్రవారం గోపానిపల్లెలోని స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. ఆ కార్యక్రమానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆయన సోదరులు కృష్ణ కిషోర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి సంజీవరెడ్డి, వారి కుటుంబ సభ్యులతో పాటు వీరం రెడ్డి శంకర్ రెడ్డి ,వీరం రెడ్డి శ్రీనివాసరెడ్డి, వీరం రెడ్డి, ముత్తుముల కుటుంబాలకు చెందిన బంధుమిత్రులు, కొమరోలు మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ ఖాదర్, కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొనేని వెంకటేశ్వర్లు యాదవ్, గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్



చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, డైరెక్టర్లు తిరుమలరెడ్డి, గజ్జలకొండ నారాయణ ,షేక్ హసీనా, టిడిపి నేతలు ముత్తుముల ఎల్లారెడ్డి, పులకుర్తి వెంకటేశ్వర్లు, మల్లికార్జున రెడ్డి ,కొమరోలు వార్డు మెంబర్ షేక్ సుభాని, కొమరోలు పట్టణ టిడిపి యువ నాయకులు బిన్నీ భాష ,నాయిబ్ రసూల్, కరీముల్లా, చికెన్ కొట్టు ఖాజావలి ,మండలంలోని పలు గ్రామాల నుంచి, గిద్దలూరు నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి తరలివచ్చిన తెలుగుదేశం పార్టీ, జనసేన బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు,



అభిమానులు గోపానిపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు . కుమారులు, కుమార్తెలు ,అల్లుళ్లు, బంధుమిత్రులు రాఘవరెడ్డికి కన్నీటి వీడ్కోలు పలికారు. రాఘవరెడ్డి భౌతికాయాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి పసుపు పచ్చని పూలదండలతో అలంకరించిన వాహనంపై ఏర్పాటు చేసి రాఘవ రెడ్డి మృద్దేహం పై పూలు చల్లుకుంటూ ఆయన నివాస గృహం నుంచి స్మశాన వాటిక వరకు మేళ తాళాలతో ఊరేగింపుగా తరలించారు. దారి పొడవునా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు రాఘవరెడ్డి అమర్ రహే అంటూ నినాదాలు. స్మశాన వాటికలో హిందూ సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియ నిర్వహించారు.

## యశస్విని వైద్యశాలలో.. నూతన సంవత్సరం డాక్టర్ను అభినందించిన సిబ్బంది.



**పెన్ పవర్, కంభం జనవరి 2**

నూతన సంవత్సరం మరింత ఉత్సాహంగా పనిచేస్తూ ఆ వైద్యశాల డాక్టర్ షర్మిల చూపిస్తున్న ప్రేమ అనురాగాలు తాము ఎన్నటికీ మరువలేమని అక్కడ పనిచేస్తున్న సిబ్బంది నూతన సంవత్సరం ఘనంగా సన్మానించారు. కంభం పట్టణంలోని యశస్విని వైద్యశాల డాక్టర్ షర్మిల వైద్యశాల డైరెక్టర్ దండు విద్యాసాగర్ ను పనిచేస్తున్న సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల మేనేజర్ ప్రసాద్ పిఆర్ఓ ఫిలిప్ ఫార్మసీ మహేష్ కలవడం జరిగింది.

## మానవత్వం చాటుకున్న సర్పంచ్ దూదేకుల పెద్దమస్తాన్

### మట్టి ఖర్చులకు ఐదువేలు ఆర్థిక సహాయం





**తర్లుపాడు పెన్ పవర్ జనవరి2**

అనారోగ్యంతో మృతి చెందిన ఓ వ్యక్తి కుటుంబానికి కేతాగడిపి సర్పంచ్ దూదేకుల పెద్ద మస్తాన్ ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. తర్లుపాడు మండలం కేతాగుడిపి గ్రామంలోని ఎస్సీ పాలెం చెందిన పులుకూరి గురవయ్య ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ డి.పి.మస్తాన్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి భరోసా కల్పించారు. అంత్యక్రియలు జరుపుకోవడానికి వారి కుటుంబానికి మట్టి ఖర్చు నిమిత్తం 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులు పెద్ద మస్తాన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అదృశ్యమైన పిల్లల కేసును ఛేదించిన పోలీసులు





**పొదిలి, పెన్ పవర్, జనవరి 2**

అదృశ్యమైన పిల్లల కేసును గంటల్లోనే ఛేదించి, తమ సత్తా చాటారు పొదిలి పోలీసులు. మండలంలోని జాబ్లాపురం గ్రామానికి చెందిన ముగ్గురు పిల్లలు గురువారం సాయంత్రం ఇంట్లో మందలించారని అలిగి వెళ్లిపోయారు. వారి తల్లిదండ్రులు ఎంతసేపు గాలించినప్పటికీ ఫలితం లేకపోవడం తో విషయాన్ని జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి దృష్టికి తీసుకుని వెళ్లారు. దీంతో విజయలక్ష్మి వారి తల్లిదండ్రుల ద్వారా పొదిలి పోలీసులకు ఫిర్యాదు ఇప్పించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్ కుమార్ కేసును చాలెంజ్ గా తీసుకొని మూడు ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దింపారు. పొదిలి ఏఎస్ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసు బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టి, పిల్లల ఆచూకీ కనుగొన్నారు. అదృశ్యమైన పిల్లలు పొదిలికొండ వద్ద ఉన్నట్లు తెలుసుకున్న పోలీసులు పిల్లలను గుర్తించి వారిని తీసుకుని వచ్చి తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించారు. తమ పిల్లల్ని క్షేమంగా తమ వద్దకు చేర్చిన పొదిలి పోలీసు సిఐ రాజేష్ కుమార్, ఏఎస్ఐ సత్యనారాయణ, రైటర్ గౌతమ్ లను పిల్లల తల్లిదండ్రులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన

## 45 మంది స్వచ్ఛంద సేవకులకు ప్రత్యేక శిక్షణ




**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 02**

37వ జాతీయ రహదారి భద్రతా మహోత్సవాలు సందర్భంగా రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ముందుకు వచ్చిన స్వచ్ఛంద సేవకులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో క్విజ్ కాలేజ్, నెహ్రూ యువ కేంద్రం నుంచి మొత్తం 45 మంది స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు. జిల్లా ఉప రవాణా కమిషనర్ ఆర్. సుశీల, అధ్యక్షతన ఈ శిక్షణ సమావేశం ప్రకాశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కే. రామచంద్రరావు మోటారు వాహన తనిఖీ అధికారి, సురేంద్ర ప్రసాద్ మోటారు వాహన తనిఖీ అధికారి,కె. జయ ప్రకాశ్ సహాయ మోటారు వాహన తనిఖీ అధికారి పాల్గొని స్వచ్ఛంద సేవకులకు రహదారి భద్రతపై శిక్షణ ఇచ్చారు. రోడ్ సేఫ్టీ అవగాహన, ట్రాఫిక్ విద్య, ప్రధమ చికిత్స, క్రమశిక్షణ, సురక్షిత డ్రైవింగ్ అంశాలపై శిక్షణలో అవగాహన కల్పించారు. అనంతరం ఆర్టీసీ బస్ స్టాండ్ లో నిర్వహించిన జాతీయ రహదారి భద్రతా మహోత్సవాలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ మోటారు వాహన తనిఖీ అధికారి యు. ధర్మేంద్ర, మాట్లాడుతూ రహదారి భద్రత నేటి కాలంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని తెలిపారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనం నడపరాదని, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, అలాగే సురక్షిత దూరం పాటించాలని సూచించారు. సహాయ మోటారు వాహన తనిఖీ అధికారి కె. జయ ప్రకాశ్, మాట్లాడుతూ ఇప్పటివరకు 36 జాతీయ రోడ్ సిఫ్ట్ మాసాలు పూర్తయినా, ఇంకా రోడ్డు ప్రమాదాలు తగ్గకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు స్వీయ అవగాహనతో ప్రభుత్వ నిబంధనలను పాటించాలని, పరిసరాలను గమనిస్తూ ట్రిపుల్ రైడింగ్, మద్యం సివించి వాహనం నడపడం, వేగం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ వంటి అక్రమాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే గాయపడిన వారికి సహాయం చేసి 108 అంబులెన్స్, పోలీసులకు సమాచారం ఇవ్వాలని, మంచి సమారిటన్గా ప్రాణాలను కాపాడాలని సూచించారు. అదేవిధంగా, ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఆర్టీసీ అధికారులు బస్సుల్లో ప్రయాణికులకు అత్యవసర ద్వారాలు, ఎమర్జెన్సీ ఎగ్జిట్లు గురించి అవగాహన కల్పించే విధంగా మాక్ డ్రిల్లులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం డి. శ్రీనివాస్ రావు, ఆర్టీసీ ఓఎం రవి కాంత్, ఒంగోలు ఒకటవ టౌన్ సీఐ నాగ రాజు, పాల్గొని, ప్రజలకు రహదారి భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై సమాజంలో అవగాహన పెరిగి, ప్రమాదాలు తగ్గేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు పిలుపునిచ్చారు.

## ఎనర్జీ అసిస్టెంట్ జాన్సన్ కు జరిగిన విద్యుత్ ప్రమాదంపై విచారణ ప్రారంభం

### రెడ్డి చర్ల సబ్ స్టేషన్ షిఫ్ట్ ఆపరేటర్ రవి తప్పిదం వల్ల తీవ్రంగా గాయపడిన జేఎల్ఎం జాన్సన్.

### పెన్ పవర్ దినపత్రిక ద్వారా సమాచారం తెలుసుకొని విచారణకు ఆదేశించిన జిల్లా విద్యుత్ శాఖ అధికారులు.

### అధికారుల ఆదేశాల మేరకు కొమరోలు వచ్చి విచారణ చేపట్టిన డిపి కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు.

**కొమరోలు పెన్ పవర్ జనవరి 2**

కొమరోలు మండలం బ్రాహ్మణపల్లి పొలాల్లో గురువారం జరిగిన విద్యుత్ ప్రమాదం పై జిల్లా విద్యుత్ శాఖ అధికారులు విచారణ చేపట్టారు. కొమరోలు మండలం బ్రాహ్మణపల్లి పొలాల్లో గల విద్యుత్ స్తంభం పై ఏర్పాటు చేసిన విద్యుత్ తీగ గురువారం ఉదయం తెగి మంటలు లేవటాన్ని గమనించిన పొలం యజమాని మహేశ్వర్ రెడ్డి సమాచారాన్ని బ్రాహ్మణపల్లి గ్రామ సచివాలయంలో ఎనర్జీ అసిస్టెంట్ గా పని చేస్తున్న జాన్సన్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. అయితే ఆ సమయంలో జాన్సన్ కొమరోలు లో ఉండి వెంటనే తన వాహనంపై బ్రాహ్మణ పల్లె పొలాలకు చేరాడు. అక్కడ విద్యుత్ తీగ తెగి వేలాడుతూ మంటలు కనిపించాయి. దీనితో సదరు తీగకు మరమ్మతులు చేసేందుకు వీలుగా రెడ్డి చర్ల విద్యుత్ సబ్ స్టేషన్ లో డ్యూటీలో ఉన్న షిఫ్ట్ ఆపరేటర్ అక్కపల్లి రవికి ఫోన్ చేసి ఎల్ సి ఇవ్వాల్సిందిగా కోరాడు .ఆ మేరకు ఎల్సీ ఇచ్చినట్లుగా రవి చెప్పటంతో జాన్సన్ విద్యుత్ స్తంభం పైకి ఎక్కి మరమ్మతులు చేసేందుకు వేలాడుతున్న విద్యుత్ తీగను ముట్టుకోగా ఆ తీగలో విద్యుత్ ప్రసారం జరుగుతూ ఉన్నందువల్ల జాన్సన్ విద్యుత్ షాక్ కు గురై, కాలిన గాయాలతో కిందపడ్డాడు .అయితే స్తంభం కిందనే ఉన్న రైతు మహేశ్వర్ రెడ్డి జాన్సన్ నేలపై పడకుండా చక్యంగా మధ్యలోనే పట్టుకున్నాడు. దీనితో జాన్సన్ తలకు బలమైన గాయాలు కాకుండా కాపాడగలిగారు. అయితే చేతులకు శరీర భాగాలకు అయిన కాలిన గాయాలతో తలడిల్లుతున్న జాన్సన్ ను రైతులు కొమరోలు ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. సదరు సంఘటన పై కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు సంబంధిత విద్యుత్ శాఖ ఉన్నత అధికారులకు సమాచారం అందించారు. కాగా ప్రమాద సంఘటనపై పెన్ పవర్ దినపత్రికలో శుక్రవారం వార్త కథనం వెలువడింది. ఏఈ ఫిర్యాదు, పెన్ పత్రికలో వెలువడిన వార్త కథనానికి స్పందించిన జిల్లా విద్యుత్ శాఖ అధికారులు బ్రాహ్మణ పల్లె పొలాల్లో జరిగిన సంఘటనపై విచారణ చేయుటకు నిర్ణయించి డిపి కానిస్టేబుల్ వెంకటేశ్వర్లును శుక్రవారం కొమరోలు కు పంపించారు. ఆయన కొమరోలు కు చెందిన విద్యుత్ శాఖ సిబ్బందితో బ్రాహ్మణపల్లి పొలాలకు వెళ్లి ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ఆ సందర్భంగా పొలం యజమాని మహేశ్వర్ రెడ్డితో కూడా జరిగిన సంఘటనపై స్టేట్మెంట్ రికార్డు చేశారు. కొమరోలు విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ ఖాదర్బాషా తో కూడా స్టేట్మెంట్



రికార్డు చేసినట్లుగా తెలిసింది, ఇక విద్యుత్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జాన్సన్ మెరుగైన చికిత్స కోసం నంద్యాలకు వెళ్లి ఉండటంతో ఆయనతో స్టేట్మెంట్ రికార్డు చేయలేకపోయారని తెలిసింది .కాగా ఎల్సి ఇచ్చానని చెప్పి తప్పుడు సమాచారం ఇచ్చి, జేఎల్ఎం జాన్సన్ తీవ్రంగా గాయపడుటకు కారకునిగా భావిస్తున్న రెడ్డిచర్ల విద్యుత్ సబ్టేషన్ షిఫ్ట్ ఆపరేటర్ అక్కపల్లె రవితో స్టేట్మెంట్ రికార్డు చేసేందుకు ప్రయత్నించి రవికి డిపి కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు ఫోన్ చేయగా, తాను దూరంగా ఉన్నానని ,ఒంగోలు విద్యుత్ శాఖ కార్యాలయానికి వచ్చి స్టేట్మెంట్ ఇస్తానని చెప్పినట్లుగా తెలిసింది. 2023 సెప్టెంబర్ 14వ తేదీన రెడ్డి చర్ల సబ్ స్టేషన్ లో షిఫ్ట్ ఆపరేటర్ గా పనిచేస్తున్న రవి అప్పట్లో కూడా ఇచ్చిన తప్పుడు సమాచారంతో జేఎల్ఎం గా పనిచేస్తున్న సుబ్బరాయుడు కూడా గోనెపల్లి పొలాల్లో విద్యుత్ స్తంభం ఎక్కి తీగలకు మరమ్మత్తులు చేసేందుకు ప్రయత్నిస్తుండగా విద్యుత్ షాక్ కు గురై తీవ్రంగా గాయపడ్డాడు .అతనిని నంద్యాల ఆసుపత్రిలో చేర్పించగా దాదాపు నెలరోజుల పాటు మృత్యువుతో పోరాడి చికిత్స పొంది తిరిగి వచ్చాడు. ఆ సంఘటనపై కూడా డిపి కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు సుబ్బరాయుడు ను పిలిపించి అప్పట్లో జరిగిన సంఘటనపై స్టేట్మెంట్ రికార్డు చేశారని తెలిసింది.

## గిరిజన మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి

### టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు





**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 2**

చెంచు, సుగాలి మహిళలు స్వయం ఉపాధి సాధించేందుకు కుట్టు శిక్షణ కేంద్రాలు దోహదపడతాయని, ప్రభుత్వం కుట్టు శిక్షణ ఇచ్చి ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణి చేయడం అభినందనీయమని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు అన్నారు. శుక్రవారం ఐ టీ డి ఎ యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు సమికృత గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన చెంచు గిరిజన మహిళలకు ఆయన కుట్టు మిషన్లను పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చెంచు, సుగాలి, దళితుల అభివృద్ధికి ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని, తెలుగుదేశం ప్రభుత్వంలోవారి అభివృద్ధి సాధ్యమని, గత ప్రభుత్వం చెంచు గిరిజనుల అభివృద్ధి పూర్తిగా మరచిందని అన్నారు. ఐటీడీఎ సంస్థను తెలుగుదేశం ప్రభుత్వమే స్థాపించిందని, పక్కా గృహాలు, సిమెంట్ రోడ్లు, సబ్సిడీ రుణాలను మంజూరు చేసిందన్నారు. చెంచు గిరిజనులు వారి పిల్లలను విద్యా బాట పట్టించి చదువులో రాణించేలే కృషి చేయాలని, చదువే అభివృద్ధికి బాట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, పట్టణ అధ్యక్షులు పెరుమాళ్ళ మల్లికార్జున, నాయకులు చేకూరి సుబ్బారావు, వేగినాటి శ్రీనివాస్, మంత్రునాయక్,కొత్తమాసు సుబ్రహ్మణ్యం,తోట మహేష్ నాయుడు,చెవుల అంజయ్య,మేడగం సుబ్బారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## పొదిలి పోలీసు సిఐని కలసిన ప్రభుత్వ న్యాయవాది షబ్బీర్

**పొదిలి, పెన్ పవర్, జనవరి 2**

పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్ కుమార్ ను ప్రభుత్వ న్యాయవాది షేక్ షబ్బీర్ కలుసుకున్నారు. శుక్రవారం నాడు ఆయన సి ఐ రాజేష్ కుమార్ ను కలసి పలు విషయాలు మాట్లాడారు. ముందుగా సిఐ రాజేష్ కుమార్ ను ప్రభుత్వ న్యాయవాది షబ్బీర్ శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది షబ్బీర్ తో పాటు హబీబుల్లా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కరిముల్లా బేగ్, లాల్ ఫౌండేషన్ అధినేత తనయుడు మహమ్మద్ అలీ, షేక్ ఖాదర్ భాష తదితరులు పాల్గొన్నారు.






# వై కా ప ప్రభుత్వం చేసిన అరాచకాలను

# కూటమి ప్రభుత్వం సరిచేస్తుంది..

**రీ-సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం**

**-పట్టాదారు పాసు పుస్తకాలు రైతులకు భరోసా..**

**గిద్దలూరు శాసనసభ్యులు - ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ..**

**అనుమలపల్లె గ్రామంలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ**

**ప్రజా ధనంతో ముద్రించిన పాస్ పుస్తకాల పై, జగన్ ఫోటోలు వేసి పబ్లిసిటీ**

**నియోజకవర్గంలోని 9094 మంది రైతులకు రాజముద్రతో కూడిన నూతన పాస్ పుస్తకాలు పంపిణీ..**





**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 2**

చేతకాని పాలనతో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సరి చేస్తుందని. రీ-సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించటంతో పాటు రాజముద్రతో అందించే పట్టాదారు పాసు పుస్తకాలు రైతులకు భరోసా కలిగిస్తుందని గిద్దలూరు శాసనసభ్యులు - ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వం తప్పులతో ముద్రించిన పాస్ పుస్తకాల స్థానంలో రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రాచర్ల మండలం, అనుమలపల్లె గ్రామంలో రీ సర్వే గ్రామసభ కార్యక్రమం శుక్రవారం ఉదయం జరిగింది. భూమి యజమాన్యపు హక్కు , పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. రైతులకు వారి భూమి పై హక్కును స్పష్టంగా నిర్ధారించే పట్టాదారు పాసు పుస్తకాలు అందించటం సంతోషంగా వుందన్నారు. గత ప్రభుత్వం వ్యవస్థలను గందరగోళానికి గురిచేసి రైతులను అయోమయంలో పడేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. రీ-సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, భవిష్యత్‌లో రైతులు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు సులభంగా పొందేందుకు ఈ పాసు పుస్తకాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. గత పాలకులు వ్యవస్థలను ఎలా నాశనం చేశారో అందరికీ తెలుసున్నారు. ప్రజల ఆస్తుల పై జగన్ రెడ్డి ఆయన ఫోటోలను ముద్రించుకొని, ప్రజాధనంతో పబ్లిసిటీ చేసుకున్నారని మండిపడ్డారు. భూ యజమానుల ఫోటోలతో కూడిన పాసు పుస్తకాలను కూటమి ప్రభుత్వం పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను రైతులు ఎంతో ఆనందంగా తీసుకుంటున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఒక్క గిద్దలూరు నియోజకవర్గంలోనే 9094 మంది రైతులకు పాసు పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, నేటి నుండి ఈ నెల 9 వరకు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి చెప్పారు. రైతాంగం ఆనందపడేలా మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, సొసైటీ బ్యాంకు చైర్మన్ గోపిరెడ్డి జీవన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, ఎంపీడీఓ వెంకట్రామిరెడ్డి, తహసీల్దార్ ఎల్. వెంకటేశ్వర్లు, అనుమలపల్లె టీడీపీ నాయకులు సిరిగిరి వెంకటపతి, మాజీ సర్పంచ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ భూపని కాశయ్య, సిరిగిరి శ్రీహరి, మాజీ సర్పంచ్ రామ కోటయ్య, టీడీపీ నాయకులు పాపిశెట్టి శ్రీనివాసులు, బాకీ శివ, మండల ప్రధాన కార్యదర్శి యాసం లక్ష్మిరెడ్డి, మాజీ జడ్పీటీసీ బత్తిని వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నియమ నిబంధనలను పాటించకపోతే చర్యలు తప్పవు

**పొదిలి పోలీసు సిఐ రాజేష్ కుమార్**



**పొదిలి, పెన్ పవర్, జనవరి 2**

వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలను పాటించకపోతే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో ఆయన వాహనాలను తనిఖీలు జరిపారు. ఈ సందర్భంగా సి.ఐ రాజేష్ కుమార్ మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలను సక్రమంగా పాటించడం ద్వారా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, అటువంటి వారిపై కేసులు నమోదు చేయటం జరుగుతుందని సి ఐ రాజేష్ కుమార్ హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, అలాగే కార్లు లాంటి వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని సిఐ రాజేష్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజేష్ కుమార్ తో పాటు ఏఎస్ఐ సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిన్నెల్లి రామకృష్ణా రెడ్డీని అన్యాయంగా నిర్బంధించారు

**సెంట్రల్ జైలులో పిన్నెల్లి సోదరులును పరామర్శించిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్**



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 2**

మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డిపై అక్రమ కేసులు పెట్టి అన్యాయంగాజైలులో నిర్భందించారని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని, ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డిని శుక్రవారం పరామర్శిం చారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. దాడులు చేసేది వీళ్లే. మళ్లీ తమపైనే దాడులు చేస్తున్నారంటూ కేసులు పెట్టేదీ వీళ్లే అని చంద్రశేఖర్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఇంత దారుణంగా పరిపాలన సాగిస్తున్నారని, కూటమి కుట్ర రాజకీయాలు ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్ని కల్లో తగిన బుద్ది చెబుతారని అన్నారు.అనంతరం నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డిని వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ వైసిపి నాయకులు ఏకుల ముసలారెడ్డి, భూమిరెడ్డి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలి

**సిఐ షేక్ అన్వర్ బాషా**



**కందుకూరు పెన్ పవర్, జనవరి 2**

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాల్సిందేనని కందుకూరు సిఐ షేక్ అన్వర్ బాషా అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం రహదారి భద్రత లో భాగంగా కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓగూరు గ్రామం వద్ద హైవే 167బి పై వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీ నందు ద్విచక్ర వాహనదారులపై (హెల్మెట్ లేని) వారిపై 12420 రూపాయలు జరిమానాలు విధించారు. వారందరికీ హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలని, డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ అందుబాటులో ఉంచుకోవాలని కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కౌన్సిలింగ్ నందు కందుకూరు సిఐ షేక్ అన్వర్ బాషా, కందుకూరు రూరల్ ఎస్సై రాము, సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు కందుకూరులో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**కందుకూరు పెన్ పవర్, జనవరి 2:**

కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జనవరి 4వ తేదీ ఆదివారం కందుకూరు పట్టణంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం జరుగుతుంది అని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కుమారుడు సందీప్ జన్మదిన సందర్భంగా ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే స్వయంగా ఏర్పాటు చేస్తున్నారు. ప్రముఖ కంటి హాస్పిటల్ గుంటూరు పెదకాకాని శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో డాక్టర్లు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారిని, పెదకాకాని ఆసుపత్రికి తీసుకువెళ్లి కంటి ఆపరేషన్లు చేయిస్తారు. కావున కంటి జబ్బులతో బాధపడేవారు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## టెన్నిస్ బాల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ రాష్ట్రస్థాయి జట్టులో స్థానం సాధించిన నాయబ్ రసూల్‌కు అభినందనలు

*కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి నాయబ్ రసూల్ ను అభినందించిన పాఠశాల ఉపాధ్యాయులు.*

**కొమరోలు, పెన్ పవర్ జనవరి 2**

ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ బాల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ రాష్ట్ర బృందానికి ఎంపికైన కొమరోలు పట్టణానికి చెందిన షేక్ నాయబ్ రసూల్ ను కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసి 2010 -11 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న కొమరోలు పట్టణానికి చెందిన షేక్ నాయబ్ రసూల్ వ్యాయామ ఉపాధ్యాయ శిక్షణ పొందారు. ఆ మేరకు నాయబ్ రసూల్ విద్యార్థులకు ,యువకులకు ఉచితంగా శిక్షణ ఇస్తూ వారిని క్రీడాకారులుగా తీర్చి దిద్దుతున్నారు. కాగా ఆంధ్ర ప్రదేశ్ టెన్నిస్ బాల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ 2026 లో జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర జట్టుకు నాయబ్ రసూల్ ఎంపికయ్యారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం కొమరోలు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమానికి ఆ పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఆ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ నాయబ్ రసూల్ క్రమశిక్షణకుల విద్యార్థి మాత్రమే కాకుండా ,గొప్ప నైపుణ్యం ,క్రమశిక్షణ గల క్రీడాకారుడని, అల్లా కు ప్రీతిపాత్రమైన భక్తుడని పేర్కొన్నారు , పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు విశ్వరూప చారి మాట్లాడుతూ, నాయబ్ రసూల్ ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు యువకులు కూడా గొప్ప క్రీడాకారులుగా అభివృద్ధి చెందాలని కోరారు .నాయబ్ రసూల్



ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ బాల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ 2026 రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక కావడం అభినందనీయమని హర్షనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో జాతీయస్థాయి ప్రీమియర్ లీగ్ కు ఎంపిక కావాలని తద్వారా ఆయన ఎన్నో విజయాలు సాధించి, కొమరోలు పట్టణానికి, కొమరోలు మండలానికి, తాను విద్యాభ్యాసం చేసిన ప్రభుత్వ హైస్కూల్ కు మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టాలని కోరుతూ ఆ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, పలు ఉపాధ్యాయులు ఆకాంక్షిస్తూ, ఆశీర్వదిస్తూ, శుభాకాంక్షలు తెలిపారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయురాలు సునీత తో పాటు ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు బుర్రా ఆర్థిక సహాయం



**ఉలవపాడు పెన్ పవర్, జనవరి 2**

మండలంలోని కరేడు పంచాయతీ నందు అలగాయపాలెం యస్.సి కాలనీ వాసులు నవంబరు నెలలో ఆటో రోడ్డు ప్రమాదానికి గురై 12 మంది ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ ఇంటికి వచ్చిన వారిని, కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. వారు చికిత్స అనంతరం ఇల్లకు చేరిన తరువాత మరియొక సారి వచ్చి అందరినీ పలకరించి ఆర్థిక సహాయం చేస్తాను అని చెప్పిన మాట, ఇటీవల కాలంలో వారి నివాసాలకు వచ్చిన విషయం తెలుసుకుని, వారి నివాసాలకు వెళ్లి ఆరోగ్య పరిస్థితులను తేలుసుకొని, ఆర్థిక సహాయం చేసి బుర్రా మధుసూదన్ యాదవ్ మాట నిలబెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, నియోజకవర్గ మండల నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజు, కోటు కోటిలింగం, వెలిచెర్ల ధనకోటి, గణేశం గంగిరెడ్డి, చీమల రాజా, అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, బిల్లా రమణయ్య, పీతల రామకృష్ణ, కరేటి కోటేశ్వరరావు, తల్లపనేని గోపి, అప్పనబోయిన రాజేష్, సయ్యద్ ఫజల్,



మద్దసాని నవీన్, పాలవల్లి అమర్నాథ్ రెడ్డి, సయ్యద్ దస్తగిరి సాహెబ్, రాయపాటి శివ, చేజర్ల వెంకటరామిరెడ్డి, మానం సుబ్బారావు, తెడ్డు వెంకట్వేశ్వరరేడ్డి, శ్రీనివాస రెడ్డి, రావినూతల రత్నం, దాసరి రాము, గంగవరపు డేవిడ్, వినగలూరి చంటీ, మేకనబోయిన చెంచయ్య, సవరం వెంకట్రావు, స్తానికులు ఆశ్వీరాధం శ్రీకాంత్ అంజయ్య తిరుపతి(విటిఆర్) చిన్న తిరుపతి రాయుడు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ స్టేట్ డైరెక్టర్ నుకలసిన బిజెపి నాయకులు


**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 2**

మాజీ ప్రకాశము జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ప్రస్తుత స్టేట్ సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ పి వి శివా రెడ్డి ని కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు గిద్దలూరు పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, మాజీ జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరీ శ్రీనివాసులు,బత్తుల శ్రీనివాసులు ఆయన్ను కలిశారు. ఈ సందర్భంగా పి వి శివా రెడ్డి మాట్లాడుతూ తనకు రాష్ట్ర బీజేపీ పార్టీ అప్పగించిన బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహిస్తూ కార్మికుల సమస్యలు పరిష్కారము కోసము పనిచేస్తానని అంతే కాకుండా భవిష్యత్తు లో గిద్దలూరు అసెంబ్లీ లో భారతీయ జనతా పార్టీ విస్తృతంగా అభివృద్ధికి తన సహకారము ఉంటుంది అని తెలియ చేశారు.



# తెలుగుదేశం పార్టీ ఉత్తమ కార్యకర్తగా ముత్తుముల ఎల్లారెడ్డి ఎంపిక

## ఎల్లారెడ్డికి ఉత్తమ కార్యకర్తగా ప్రశంసా పత్రాన్ని అందజేసిన గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి.







**కొమరోలు పెన్ పవర్ జనవరి 2.**

కొమరోలు మండలం బాధినేనిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల ఎల్లారెడ్డి తెలుగుదేశం పార్టీ ఉత్తమ కార్యకర్తగా ఎంపికయ్యారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాలను సూచనలను పాటిస్తూ ముత్తుముల ఎల్లారెడ్డి తెలుగుదేశం పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తూ వస్తున్నారు. సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమాన్ని ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేసి కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలలో నమ్మకాన్ని విశ్వాసాన్ని కలిగించటంలో ముత్తుముల ఎల్లారెడ్డి విశేషంగా కృషి చేశారు .ఆయన సేవలను పార్టీ పట్ల చూపిస్తున్న వినయ విధేయతలు, అంకితభావాన్ని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన చేస్తున్న కృషిని వివరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల ఎల్లారెడ్డి పేరును పార్టీ ఉత్తమ కార్యకర్త నియామకం కొరకు సిఫారసు చేశారు.ఆ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎల్లారెడ్డిని తెలుగుదేశం పార్టీ ఉత్తమ కార్యకర్తగా ఎంపిక చేసి ప్రశంసా పత్రాన్ని గిద్దలూరు పార్టీ కార్యాలయానికి పంపించారు. గిద్దలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో శాసనసభ్యులు అశోక్ రెడ్డి ముత్తుముల ఎల్లారెడ్డికి ఉత్తమ కార్యకర్త ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందించారు. రాబోవు రోజుల్లో కూడా పార్టీ అభివృద్ధికి ,రాష్ట్ర కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి ,సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజలలో ప్రచారం చేసి, ప్రజలను చైతన్య పరచాలని ఆయన ఎల్లారెడ్డిని కోరారు. గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ ,ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పనిచేస్తూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆ వంతుగా కృషి చేస్తానని ఎల్లారెడ్డి తెలిపారు. ఆ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, గిద్దలూరు మార్కెట్ యార్డు చైర్మన్ బైలడుగు బాలయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి ,డైరెక్టర్లు బిజ్జాల తిరుమలరెడ్డి ,గజ్జలకొండ నారాయణ, షేక్ హసీనా తదితర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మినీ అంగన్‌వాడీలకు 39 మందికి పదోన్నతి ఉత్తర్వుల పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే ముత్తుముల




**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 2**

కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్‌వాడీలుగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో, నియోజకవర్గంలోని లబ్ధిదారులకు పదోన్నతి పత్రాలను ఆయన పంపిణీ చేశారు. శుక్రవారం సాయంత్రం గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గిద్దలూరు, బెస్తవారిపేట మండలాలకు చెందిన 39 మంది మినీ అంగన్‌వాడీ కార్యకర్తలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పదోన్నతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీల పట్ల అత్యంత సానుకూలంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీలు కోరిన 15 ప్రధాన డిమాండ్లలో ఇప్పటికే 13 డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చిందని ఆయన స్పష్టం చేశారు. అంగన్‌వాడీలు పదవీ విరమణ చేసిన అనంతరం ఇచ్చే ఆర్థిక సాయాన్ని 1,20,000 రూపాయలకు పెంచడం, మట్టి ఖర్చుల నిమిత్తం ఇచ్చే మొత్తాన్ని 15,000 రూపాయలు, పదవీ విరమణ కాలాన్ని 62 సంవత్సరాలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం జరిగిందన్నారు.. తమ చిరకాల వాంఛ అయిన పదోన్నతిని కల్పించినందుకు, అలాగే తమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కి అంగన్‌వాడీ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన కంచర్ల విజయ్ శ్రీనివాస్





**కందుకూరు పెన్ పవర్, జనవరి 2**

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో నిర్వహిస్తున్న స్కందపురి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కంచర్ల విజయ్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ విద్య సంక్షేమ మౌలికవసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, గోకరాజు హరికృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ వారు క్రీడల ద్వారా యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం సాధ్యమవుతుందని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఇటువంటి క్రీడా కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడా కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం ఉంటుందని వారు తెలిపారు. ఈ టోర్నమెంట్‌ను సమర్థవంతంగా నిర్వహించిన స్కంధపురి క్రికెట్ క్లబ్ కమిటీ సభ్యులు సాకిరి రవితేజ, శెట్టి కొండయ్య, పాలంకి శశి, తలమంచి సుమన్ ,శ్యామ్ తదితరులు, ఈ టోర్నమెంట్ నిర్వహణకు సంబంధించి ఇంటూరి నాగేశ్వరరావు సంపూర్ణ సహకారం ప్రోత్సాహంతోనే ఈ క్రీడా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగలిగామని నిర్వాహకులు తెలిపారు. యువతలో క్రీడా ప్రతిభను ప్రోత్సహించడంలో ఆయన అందించిన మద్దతు ప్రశంసనీయమని వారు పేర్కొన్నారు. నాగేశ్వరరావు, కంచర్ల విజయ శ్రీనివాస్, పోకూరి రాంబాబు లకు, స్పాన్సర్లు సహాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# దొంగతనాలు, బాల్యవివాహాలు ,రోడ్డు నిబంధనలపై ప్రజలకు అవగాహన

## రాజుపాలెంలో గ్రామస్తులకు అవగాహన కల్పించిన ఎస్సై నాగరాజు



**కొమరోలు పెన్ పవర్ జనవరి 2.**

కొమరోలు మండలం రాజుపాలెం ప్రజలకు కొమరోలు ఎస్ఐ నాగరాజు బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు, రోడ్డు నిబంధనలతో పాటు రాత్రి వేళలు జరిగే దొంగతనాలపై అవగాహన కల్పించారు. శుక్రవారం రాత్రి ఎస్సై నాగరాజు తమ సిబ్బందితో రాజుపాలెం గ్రామాన్ని సందర్శించారు. ఆ సందర్భంగా ఆ గ్రామంలో నివసిస్తున్న ప్రజలు యువకులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. బాల్య వివాహాల వలన బాలికలకు ఎన్నో ఇబ్బందులు ,కష్టనష్టాలు, అనారోగ్యాలు ఏర్పడగలవని, అందువల్ల 18 సంవత్సరాల వయస్సు నిండని బాలికలకు వివాహాలు చేయటం చట్టరీత్య నేరమని ఆయన తెలిపారు. అందువల్ల బాలికల తల్లిదండ్రులు తమ బాలికలను గొప్ప చదువులు చదివించాలని ,మైనర్ తీరిన తర్వాతనే వారికి వివాహాలు చేయాలని ఆయన సూచించారు .అందుకు విరుద్ధంగా బాల్యవివాహాలు చేసే ఇరు కుటుంబాల వారికితోపాటు వారికి సహకరించిన వారిపై, పురోహితులపై కూడ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. వాహనాలు నడిపేవారు రోడ్డు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని ,పరిమిత వేగంతో ప్రయాణించాలని, ఆటోలు నడిపే ఆటోవాలాలు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఆయన తెలిపారు. ప్రమాదాల పట్ల వాహనదారులు, ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రాత్రి వేళల్లో జరిగే దొంగతనాల పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల సంచారాన్ని గుర్తిస్తూ, సమాచారం తమకు తెలియజేయాలని తెలిపారు. ఆ కార్యక్రమంలో కొమరోలు పోలీస్ స్టేషన్ పోలీసు సిబ్బంది, రాజుపాలెం గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం







**పీసీపల్లి పెన్ పవర్, జనవరి 2**

రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర సాంఘికసంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవా రం కనిగిరి నియోజ కవర్గం పి.సీ.పల్లి మండలం చౌట గోగులపల్లి గ్రామంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనే యస్వామి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కుఉగ్రనరసింహా రెడ్డి ,జిల్లాకలెక్టర్ పి.రాజాబాబు రైతులకు కొత్త పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘికసంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ రాష్ట్రం లోభూహక్కులకు సంబంధించి 21లక్షల మంది రైతులకు కొత్త పాస్ పుస్తకాలను ప్రభుత్వం పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుందని అన్నారు. రాష్ట్రంలో రీ సర్వే పూర్తి చేసిన గ్రామాల లో కొత్తగా రైతులకు రాజముద్ర కలిగిన పట్టాదార్ పాస్ పుస్త కాలనుపంపిణీ చేయ డానికి ప్రభుత్వం చర్యలుతీసుకుంద న్నారు. భూమి హక్కులకు సంబంధించిన పట్టాదార్ పాస్ పుస్తకం రైతులకు హక్కుగా ప్రభుత్వం కల్పించింద న్నారు. గత ప్రభుత్వంలో పాలకులు పాసు పుస్తకాలపై వ్యక్తిగత ఫోటోలను ముద్రించి రైతులకు పంపిణీ చేయడంజరిగింది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు సమస్యలను పరిష్క రించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఆయన చెప్పారు. ముఖ్య మంత్రి ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో రీ సర్వే చేపట్టి పారదర్శ కంగా రైతులందరికీ పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేయడంజరుగు తుందని ఆయన చెప్పారు. పట్టాదార్ పాస్ పుస్తకాల్లో ఉన్న క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసిన వెంటనే రైతులకు సంబంధించి న భూముల వివరాలు, హద్దులు వెంటనే తెలుసుకోవచ్చునని ఆయన చెప్పారు. రాష్ట్రంలో రైతులు సంబంధించి 22ఏ నిషేధ జాబితాలో ఉన్న 5 రకాల భూములను తొలగించడానికి ప్రభుత్వంచర్యలు తీసుకుందని మంత్రి ఈ సందర్భంగా చెప్పారు. రాబోయే రోజుల్లో ఇనాం భూములు,అసైన్మెంట్ భూములు నిషేధిత జాబితానుండి తొలగించడానికి ప్రభుత్వంత్వరలో చర్యలు తీసుకో బోతుందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో మహిళ లకోసం శ్రీశక్తి పథకం క్రింద ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులోతీసు కొచ్చామన్నారు. అలాగేతల్లికి వందనం కార్యక్రమం క్రింద ఎంతమంది పిల్లలు ఉంటే అంత మంది పిల్లలుకూడా తల్లికి వందనం క్రింద నగదు జమ చేస్తున్నా మని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు మహిళ లకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లను ప్రతి ఇంటికి పంపిణీ చేస్తున్నామని మంత్రి చెప్పారు. గృహ నిర్మాణాలను పూర్తి చేసుకున్న లబ్ధిదారుల కు బిల్లులు వెంటనే చెల్లిస్తామని మంత్రి చెప్పారు. కొత్తగా మంజూరైన గృహాలను ఫిబ్రవరి మాసం నుండి ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని ప్రజలకు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ రైతులకు పారదర్శ కంగా సేవలందించ డానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంద న్నారు.రైతుల ఆస్తుల మీద నమ్మకం కలిగే విధంగా ప్రభుత్వం పాస్ పుస్తకాల మీద రాజముద్ర వేసి పంపిణీ చేయడం జరుగు తుందని ఆయన అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల మీద క్యూఆర్ కోడ్ తో ముద్రించడం జరిగిందని ఆయన చెప్పారు. భూములకు సంబంధించి భవి ష్యత్తులో సమస్యలు రాకుండా నూతన టెక్నాలజీని ఉపయో గించి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఈసమావేశంలో పాల్గొన్న జిల్లాకలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ భూములకు సంబంధించిన పట్టాదారుపాస్ పుస్తకాలు రైతులకు హక్కుగా ప్రభుత్వం కల్పించడం జరిగింది అన్నారు.ప్రజల సౌలభ్యం కొరకు ప్రభుత్వం గ్రామాల్లో రీ సర్వే చేపట్టి రైతులకు పట్టాదార్ పాస్ పుస్త కాలను పంపిణీ చేయడం జరుగు తుందని ఆయన చెప్పారు. జిల్లాలో రెవిన్యూ శాఖకు సంబంధించి 80 నుండి 90 శాతం వరకు సమస్యలు వస్తున్నాయన్నారు. జిల్లాలో రెవెన్యూ సమస్యలు పరిష్క రించడానికి ప్రత్యేక దృష్టి పెట్టామని ఆయన చెప్పారు. రెవెన్యూ సమస్యలు పరిష్క రించడానికి పీ.జీ.ఆర్.ఎస్ లో రెవెన్యూ క్లినిక్ లను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. రెవిన్యూ క్లినిక్ లో వీఆర్వోలు,ఎమ్మార్వో లు, రెవెన్యూడివిజన్ అధికారులు, జాయింట్ కలెక్టర్ మరియుకలెక్టర్ ఉంటారని రికార్డులు కూడా అందుబాటులో ఉంటాయని రెవెన్యూ సమస్యలను త్వరిత గతిన పరిష్కరించ డానికి వీలవుతుందని ఆయన చెప్పారు. ప్రభుత్వం పట్టాదార్ పాస్ పుస్తకాలపై రాజముద్ర తో పాటు క్యూఆర్ కోడ్ కూడా ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు. రైతులు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసుకుని తమ భూములకు వివరాలు హద్దులను నేరుగా తెలుసు కోవచ్చునని ఆయన చెప్పారు. 22 ఏ నిషేధ జాబితాలో ఉన్న 5రకాలభూము లనుతొలగించడానికి ప్రభుత్వంచర్యలు తీసుకుందని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన పాస్ పుస్తకాలు పొరపాటున పోయినా కూడా డేటాఉంటుంద ని రైతులుభయపడ నవసరంలేదనిఆయన ఈసందర్భంగా చెప్పారు.ఈసందర్భం చౌట గోగులపల్లి గ్రామంలో 322మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను రాష్ట్ర మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహా రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖఎస్.ఇ వరలక్ష్మి, జిల్లాసాంఘి కసంక్షేమశాఖఅధికారి లక్ష్మణనాయక్, కనిగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కేశవర్ధన్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.వి కృష,తాసిల్దార్ ఉషాతదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ బాలుర హాస్టల్‌ను సందర్శించిన సబ్ కలెక్టర్

*సబ్ కలెక్టర్ ఎం వెంకట శివరామిరెడ్డి -హాస్టల్ తనిఖీ చేసి వసతులపై ఆరా.*

*హాస్టల్లో భోజనాన్ని పరిశీలించారు.*

*హాస్టల్ విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని సిబ్బందికి సూచనలు.*





**పెన్ పవర్, కంభం జనవరి 2:**

ఎస్సీ బాలుర వసతి గృహాన్ని మార్కాపురం సబ్ కలెక్టర్ ఎం. వెంకట శివరామిరెడ్డి సందర్శించారు . కంభం పట్టణంలోని రావిపాడు రోడ్డులో ఉన్న ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతిగృహం 1 సబ్ కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి సందర్శించి తనిఖీలు చేశారు. పరిశుభ్రత నీటి సౌకర్యం భోజన వసతులను పరిశీలించారు .విద్యార్థుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం వారు వసతి గృహాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించడం జరిగింది. పదవ తరగతి విద్యార్థులు మీ భవిష్యత్తుకు పునాది అని దీన్ని పటిష్టంగా నిర్మించుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ శాలువాలు సబ్ కలెక్టర్ ఉచితంగా పిల్లలకు అందచేసారు. విద్యార్థులకు భవిష్యత్ అనేది ఒక వరం లాంటిదని అలాంటిది కాపాడుకునే హక్కు విద్యార్థుల పైనే ఉంది అన్నారు. తాను సబ్ కలెక్టర్ స్థాయికి ఎదిగానని 12 సంవత్సరాలు హాస్టల్లో ఉండి చదువుకొని ఈ స్థాయికి చేరుకున్నానని వారికి సూచనపాయంగా తెలియజేశారు. పిల్లలు 100% ఉత్తీర్ణత సాధించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం హాస్టల్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. భోజన ఏర్పాట్లు సౌకర్యాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టల్ పరిసరాల్లో పారిశు ద్ధ్యం మరుగుదొడ్లు వంటశాలను ఎప్పటికప్పుడు జాగ్రత్తగా పర్యవేక్షించాలని కోరారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై కూడా ఆరా తీయడం జరిగింది. హాస్టల్ సమస్యను ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు .ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి కసిరెడ్డి కోటిరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లలు అతిగా ఫోన్ చూస్తున్నారా?



పిల్లల్లో అధిక మొబైల్ వాడకం వ్యసనంగా మారి, వారి శారీరక, మానసిక ఆరోగ్యం, చదువులు, దినచర్యలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. 'టెక్స్ట్ నెక్', కళ్ల అలసట, నిద్రలేమి వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రస్తుత కాలంలో చాలా మంది ఫోన్ చేతికి ఆరో వేలిగా మారిపోయింది. పెద్దలతో పాటు చిన్న పిల్లలు కూడా ఫోన్‌ను విపరీతంగా వాడుతున్నారు. ఈ అతి వాడకం పెద్దల కంటే పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. శారీరకంగా మానసికంగా వారిని ఇబ్బందికి గురి చేస్తుంది. మీ పిల్లలు కూడా అతిగా ఫోన్ చూస్తుంటే వారిని వెంటనే ఆ అలవాటు నుంచి దూరం చేయడం ఎలాగో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.. పిల్లలో ఫోన్ చూసే అలవాటు క్రమంగా ఒక వ్యసనంగా మారుతుంది. పిల్లల దినచర్య, చదువు, ఆటలు, సామాజిక కార్యకలాపాలపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. మొబైల్ ఫోన్‌లను అధికంగా ఉపయోగించడం వల్ల పిల్లల శ్రద్ధ, నిద్ర, మానసిక ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుంది. అటువంటి పరిస్థితిలో ఈ అలవాటును ఎలా నియంత్రించాలో, పిల్లలను సమతుల్య, ఆరోగ్యకరమైన దినచర్య వైపు ఎలా ప్రేరేపించాలో అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. మొబైల్ ఫోన్‌లను అధికంగా వాడటం వల్ల శారీరక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. మొబైల్ స్క్రీన్‌పై నిరంతరం వేలాడుతూ ఉండటం వల్ల 'టెక్స్ట్ నెక్' వంటి సమస్యలు వస్తాయి, ఇది మెడ, భుజాలు, వెన్నెముకపై చాలా ఒత్తిడిని కలిగిస్తుంది. మొబైల్ ఫోన్‌ల నుండి వెలువడే నీలి కాంతి కళ్ళను అలసటకు గురి చేస్తుంది, వాటిని పొడిగా చేస్తుంది, దృష్టిని బలహీనపరుస్తుంది. రాత్రి ఆలస్యంగా మొబైల్ ఫోన్‌లను వాడటం వల్ల నిద్రలేమి, అలసట మరియు చిరాకు పెరిగే నిద్ర హార్మోన్ 'మెలటోనిన్' ఉత్పత్తి తగ్గుతుంది. గంటల తరబడి ఒకే చోట కూర్చోవడం వల్ల శారీరక శ్రమ తగ్గుతుంది, ఇది ఊబకాయం మధుమేహం వంటి జీవనశైలి వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. మొబైల్ వ్యసనాన్ని అధిగమించాలంటే తల్లిదండ్రులు ముందుగా తమ పిల్లలతో మాట్లాడటం ఉత్తమ మార్గం అని నిపుణులు అంటున్నారు. మొబైల్ ఫోన్‌లను అధికంగా వాడటం వల్ల వారి ఆరోగ్యం, చదువులు, మానసిక అభివృద్ధిపై చెడు ప్రభావం చూపుతుందని పిల్లలకు వివరించడం అవసరం. సమయ పరిమితులను నిర్ణయించడం, మొబైల్ ఫోన్‌ల కోసం ప్రత్యేక సమయాన్ని నిర్ణయించడం, పిల్లలను ఇతర ఆసక్తికరమైన కార్యకలాపాల వైపు ఆకర్షించడం ఉపయోగకరంగా ఉంటుంది. ఆటలు, విహారయాత్రలు, చదువులు, కుటుంబంతో కలిసి చేసే అభిరుచులు మొబైల్ ఫోన్‌ల నుండి దృష్టి మరల్చడానికి సహాయపడతాయి. పిల్లలు మంచి ఉదాహరణను చూడగలిగేలా తల్లిదండ్రులు కూడా మొబైల్ ఫోన్‌ల వాడకాన్ని పరిమితం చేయాలి. క్రమంగా పిల్లలను కొద్దిసేపు మొబైల్ ఫోన్‌లను ఉపయోగించడం అలవాటు చేసుకోండి.

## శాఖాహారం అధికంగా తీసుకునే దేశం



ప్రపంచంలోనే అత్యధిక శాకాహార జనాభా కలిగిన దేశంగా భారత్ గతేడాదే రికార్డు బద్దలు కొట్టింది. మనదేశంలో రకరకాల మతపరమైన, సాంస్కృతిక, చారిత్రక ప్రాముఖ్యతల కారణంగా ప్రపంచంలోని అన్ని దేశాల్లో కంటే చాలా రెట్లు ఎక్కువగా శాఖాహారుల నిష్పత్తి ఉందని తాజా నివేదికలు వెల్లడించాయి.. భారత్ జనాభాలో దాదాపు 38% నుండి 42% మంది శాఖాహారులు ఉన్నారు. జైన మతం, హిందూ మతం, బౌద్ధమతంలోని అహింస సూత్రాల కారణంగా భారతదేశం శాఖాహారంలో ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంది. దీంతో మన దేశం అత్యధిక శాతం శాఖాహారాన్ని కలిగి ఉన్న దేశాల్లో ప్రథమ స్థానంలో నిలిచింది. ఆ తర్వాత స్థానంలో మెక్సికో ఉంది. మెక్సికోలో దాదాపు 19% మంది జనాభా శాఖాహారులు. ఇటీవలి సంవత్సరాలలో ఆరోగ్యం,జంతు హక్కుల గురించి పెరిగిన అవగాహన కారణంగా శాఖాహారం వైపు ఈ దేశం మొగ్గు చూపుతోంది. మాంసాహార అలవాట్లకు ప్రసిద్ధి చెందిన బ్రెజిల్ కూడా మారుతోంది. ఇప్పుడు అక్కడ జనాభాలో దాదాపు 14% మంది శాఖాహారులు ఉన్నారు. ఈ ధోరణి ముఖ్యంగా పెద్ద నగరాల్లో కనిపిస్తుంది. ఇజ్రాయెల్ జనాభాలో దాదాపు 13% మంది శాఖాహారులు ఉన్నారు. 'కోషర్' ఆహార చట్టాలు, 'శాకాహారి' ఉద్యమం ఇక్కడ చాలా ప్రభావవంతమైనవి. టెల్ అవీవ్ నగరాన్ని ప్రపంచంలోని 'శాకాహారి రాజధాని' అని కూడా పిలుస్తారు. తైవాన్‌లోనూ దాదాపు 12% నుండి 13% జనాభా శాఖాహారులు. బౌద్ధమతం ప్రభావం, కఠినమైన ఆహార–లేబులింగ్ చట్టాల కారణంగా అధిక సంఖ్యలో శాఖాహారులు ఉన్నారు.



## అల్లంతో ఆరోగ్య ప్రయోజనాలు

శీతాకాలంలో చాలా మంది అనేక అనారోగ్య సమస్యలకు గురవుతుంటారు. ముఖ్యంగా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు తొందరగా జబ్బుల బారినపడుతుంటారు. శీతాకాలంలో రోగనిరోధక శక్తి తగ్గడం వల్ల జీర్ణ సమస్యలు, జలుబు, ఫ్లూ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. అందువల్ల శీతాకాలంలో రోగనిరోధక శక్తి పెంచే ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలి. వాటిలో ముఖ్యంగా అల్లం తీసుకుంటే ఎంతో మంచిది. శీతాకాలంలో చాలా మంది అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటూ ఉంటారు. ముఖ్యంగా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు తొందరగా జబ్బుల బారినపడుతుంటారు. శీతాకాలంలో రోగనిరోధక శక్తి తగ్గడం వల్ల జీర్ణ సమస్యలు, జలుబు, ఫ్లూ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. అందువల్ల శీతాకాలంలో రోగనిరోధక శక్తి పెంచే ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలి. వాటిలో ముఖ్యంగా అల్లం తీసుకుంటే మంచిది. అల్లంను టీలో మాత్రమే కాకుండా ఇతర ఆహార పదార్థాలకు కూడా జోడించి ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చు. అల్లం శీతాకాలంలో వచ్చే జీర్ణ సమస్యల నుంచి మనల్ని కాపాడుతుంది. వ్యాధులతో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతుంది. అంతేగాక, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. అందుకే మధుమేహ వ్యాధి బాధితులకు ఇదొక వరమనే చెప్పాలి. అయితే, డయాబెటిస్ ఉన్న వ్యక్తులు అల్లంను మితంగా తీసుకోవాలి. రోజుకు 5 గ్రాములు తీసుకుంటే చాలు. రక్తంలో చక్కరను నియంత్రిస్తుంది. ఇన్సులిన్ ఉత్పత్తిని నియంత్రిస్తుంది. ఇక అల్లంలో ఉండే యాంటీఅక్సిడెంట్స్ లక్షణాలు పుష్కలంగా ఉండటంతో మన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శీతాకాలంలో వ్యాధుల బారిన పడకుండా కాపాడుతుంది. వృద్ధులు తగినంత అల్లం తీసుకోవడం వారి ఆరోగ్యానికి మంచిది. శరీర నొప్పులు, కండరాల నొప్పులు, కీళ్ల నొప్పులు వంటి సమస్యల నుంచి వృద్ధులకు ఉపశమనం కలిగిస్తుంది. అల్లం కలిపిన మిశ్రమాలు తీసుకోవడం వల్ల శరీరం శక్తివంతం అవుతుంది. వ్యాధులు రాకుండా అడ్డుకుంటుంది.

## రైస్ ఇలా వండితే.. అన్నం తిన్నా షుగర్ కంట్రోల్!



డయాబెటీస్ ఉన్న వారు, అధిక బరువు ఉన్నవారు అన్నం తినాలంటేనే భయపడిపోతుంటారు. ఎందుకంటే అన్నంలో కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉంటాయి. దీనిని తినడం వల్ల బాడీలో కార్బోహైడ్రేట్స్ పెరిగి బరువుతో పాటు షుగర్ లెవల్స్ కూడా పెరుగుతాయని వాళ్ల టెన్షన్.. అయితే అలాంటి వారికే ఈ గుడ్‌న్యూస్.. అన్నం తిన్నా మీ బాడిలో షుగర్‌ను కంట్రోల్ ఉంచుకోవచ్చు. అన్నం తినడం వల్ల శరీరంలో కార్బోహైడ్రెడ్స్ పెరుగుతాయన్న మాట వాస్తవమే.. కానీ కొన్ని చిట్కాలను పాటించడం వల్ల వాటి పెరుగుదలను నెమ్మది చేయవచ్చు. దానితో పాటు మీ బాడిలో షుగర్‌తో పాటు బరువు పెరగడాన్ని కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. ఇందుకు మీరు పెద్దగా కష్టపడాల్సి అవసరం కూడా లేదు. కేవలం అన్నం వండేటప్పుడు అందులో కొన్ని బెండకాయలు, లేదా బంగాళాదుంపలు వేసుకుంటే సరిపోతుంది. దీని వల్ల అన్నం త్వరగా అవ్వడమే కాకుండా ఔషధంలా మారుతుంది. ఇది మేము చెబుతున్న విషయం కాదు.. వైద్య నిపుణులు డాక్టర్ సంతోష్ జాకోబ్ తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో పేర్కొన్నాడు. ఇలా అన్నంలో బెండకాయలు కలిపి వండుకొని తినడం ద్వారా మన బాడిలో షుగర్ లెవల్స్ పెరగకుండా కంట్రోల్‌లోనే ఉంటాయట.


## కొంపముంచిన హెయిర్-స్ట్రెయిటెనింగ్

హెయిర్ స్ట్రెయిటెనింగ్ చికిత్స చేయించుకున్న 17 ఏళ్ల బాలిక తీవ్రమైన మూత్రపిండాల వైఫల్యంతో ఆసుపత్రిలో చేరిందని షారే జెడెక్ ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. మరో 25 ఏళ్ల మహిళ కూడా ఒక నెల క్రితం హెయిర్ స్ట్రెయిటెనింగ్ వల్ల మూత్రపిండాల వైఫల్యంతో బాధపడిందని.. వైద్యులు అధ్యయనంలో తెలపడం కలకలం రేపింది. జుట్టు అందంగా కనిపించాలనే.. హెయిర్ స్ట్రెయిటెనింగ్ కూడా ఓ యువతిని ఆసుపత్రి పాలు చేసింది.. మీరు వింటున్నది నిజమే.. హెయిర్ స్ట్రెయిటెనింగ్ చికిత్స కోసం వెల్లిన ఓ 17 ఏళ్ల అమ్మాయి మూత్రపిండాల వైఫల్యంతో ఆసుపత్రిలో చాలా కాలం పాటు చికిత్స తీసుకుంది.. ఈ షాకింగ్ ఘటన ఇజ్రాయెల్ దేశంలో చోటుచేసుకుంది.. దీనికి సంబంధించిన షాకింగ్ నిజాలను జెరూసలేంలోని షారే జెడెక్ మెడికల్ సెంటర్ వివరించింది. హెయిర్ స్ట్రెయిటెనింగ్ చికిత్స చేయించుకున్న 17 ఏళ్ల బాలిక తీవ్రమైన మూత్రపిండాల వైఫల్యంతో ఆసుపత్రిలో చేరిందని షారే జెడెక్ ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. మరో 25 ఏళ్ల మహిళ కూడా ఒక నెల క్రితం హెయిర్ స్ట్రెయిటెనింగ్ వల్ల మూత్రపిండాల వైఫల్యంతో బాధపడిందని ఆసుప్రతి వర్గాలు తెలిపాయి. హెయిర్ స్ట్రెయిటెనింగ్ తర్వాత.. వాంతులు, తలతిరుగుడు, తీవ్రమైన తలనొప్పితో బాధపడుతున్న ఆ బాలిక, పిల్లల విభాగంలో చాలా రోజులుగా తీవ్రమైన మూత్రపిండాల వైఫల్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందింది.. ఆమె సోమవారం డిశ్చార్జ్ అయ్యింది.. ఆసుపత్రిలోని పీడియాట్రిక్ నెఫ్రాలజీ ఇన్స్టిట్యూట్‌లో అవుట్ పేషెంట్ ఫాలో–అప్‌ను కొనసాగిస్తుందని తెలిపారు. 2023లో ఆసుపత్రి నెఫ్రాలజీ ఇన్‌స్టిట్యూట్ అధిపతి ప్రొఫెసర్ లిండా షావిత్.. ఇన్‌స్టిట్యూట్‌లోని వైద్యుడు డాక్టర్ అలోన్ బెనాయ ప్రచురించిన ఒక అధ్యయనంలో 14 నుండి 58 సంవత్సరాల వయస్సు గల మహిళలు ఎటువంటి అంతర్లీన వైద్య పరిస్థితులు లేకుండా తీవ్రమైన మూత్రపిండ వైఫల్యంతో దేశవ్యాప్తంగా అత్యవసర విభాగాలకు వచ్చిన 26 కేసులను నమోదు చేశారు.వారందరూ గ్లైయాక్సిలిక్ యాసిడ్ కలిగిన జుట్టు (హెయిర్ స్ట్రెయిటెనింగ్) నిఠారుగా చేసే చికిత్సలు చేయించుకున్నారని పరిశోధకులు కనుగొన్నారు. అప్పటి నుండి ఆరోగ్య మంత్రిత్వ శాఖ గ్లైయాక్సిలిక్ యాసిడ్ కలిగిన డజన్ల కొద్దీ సౌందర్య ఉత్పత్తుల లైసెన్స్‌లను రద్దు చేసింది. "జుట్టును నిఠారుగా చేసే



ఉత్పత్తులను నేరుగా తలకు లేదా జుట్టు మూలాలకు పూయకూడదు.. కానీ వాటి నుండి కనీసం 1.5 సెంటీమీటర్ల దూరం ఉంచాలి" అని షవిత్ చెప్పారు. "అదనంగా, హెయిర్‌డ్రెస్సర్లు, క్లయింట్లు ఇద్దరూ ఉత్పత్తిని వేడి చేయకుండా జాగ్రత్త వహించాలి.. తయారీదారు సూచనల ప్రకారం మాత్రమే వ్యవహరించాలి." అని సూచించారు. కాగా.. అందంగా కనిపించాలని హెయిర్ స్ట్రెయిటెనింగ్ చేసుకుంటున్న చాలామందికి ఇదో హెచ్చరికగా పేర్కొన్నారు.

## హ్యాంగోవర్ నుండి బయటపడలా?



నూతన సంవత్సర దినోత్సవాన్ని జరుపుకోవడం, సంగీతం, స్నేహితులతో పార్టీ చేసుకోవడం, రాత్రి ఆలస్యంగా ఆనందించడం అన్నీ నూతన సంవత్సరంలో భాగం. కానీ తరచుగా, ఈ వేడుక తర్వాత మరుసటి రోజు ఉదయం, తలనొప్పి, అలసట, గందరగోళం, వికారం, బలహీనత వంటి సమస్యలు తలెత్తుతాయి. దీనిని మనం సాధారణంగా హ్యాంగోవర్ అని పిలుస్తాము. సరికొత్త లైటింగ్స్?, లేజర్ షోలు, టపాసుల మోతలు, కేక్ కటింగ్‌లు, యువత ఉత్సాహం నడుమ కొత్త సంవత్సరం 2026 ఘనంగా మొదలైంది. నూతన సంవత్సర వేడుకలు అంతటా అట్టహాసంగా జరిగాయి. ప్రపంచ దేశాలతో పాటు తెలుగు రాష్ట్రాల్లోనూ నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి. కొత్త ఆశలు, ఆశయాలతో హ్యాపీ న్యూ ఇయర్ అంటూ 2026కి ఘన స్వాగతం పలికారు. బాణసంచా కాంతి వెలుగుల్లో హైదరాబాద్? వంటి నగరాలు శోభాయమానంగా కాంతులీనుతున్నాయి. నూతన సంవత్సర దినోత్సవాన్ని జరుపుకోవడం, సంగీతం, స్నేహితులతో పార్టీ చేసుకోవడం, రాత్రి ఆలస్యంగా ఆనందించడం అన్నీ నూతన సంవత్సరంలో భాగం. కానీ తరచుగా, ఈ వేడుక తర్వాత మరుసటి రోజు ఉదయం, తలనొప్పి, అలసట, గందరగోళం, వికారం, బలహీనత వంటి సమస్యలు తలెత్తుతాయి. దీనిని మనం సాధారణంగా హ్యాంగోవర్ అని పిలుస్తాము. హ్యాంగోవర్ కు ఖచ్చితమైన నివారణ సమయం అని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. దాని లక్షణాలు 24 గంటల వరకు ఉంటాయి. అయితే, ఈ సమయంలో, మీరు కొన్ని సరళమైన, ప్రభావవంతమైన చర్యలను అనుసరించడం ద్వారా మిమ్మల్ని మీరు బాగా అనుభూతి చెందవచ్చు. నూతన సంవత్సర పార్టీ తర్వాత హ్యాంగోవర్ నుండి బయటపడటానికి మీకు సహాయపడే ఐదు చిట్కాలను తెలుసుకుందాం. ఆల్కహాల్ శరీరాన్ని డీహైడ్రేట్ చేస్తుంది. అంటే శరీరం పూర్తిగా డీహైడ్రేట్ అవుతుంది. ఇది హ్యాంగోవర్‌లకు అతిపెద్ద కారణాలలో ఒకటి. మీరు ఉదయం నిద్రలేచిన వెంటనే నిండు వాటర్ బాటిల్‌ను నింపి నీరు త్రాగండి. కొబ్బరి నీళ్లు, నిమ్మరసం లేదా తాజా పండ్ల రసం కూడా ప్రయోజనకరంగా ఉంటాయి. హ్యాంగోవర్‌ను వదిలించుకోవడానికి మళ్ళీ ఆల్కహాల్ తాగడం సరైన మార్గం కాదని గుర్తుంచుకోండి. ఇది మీ పరిస్థితిని మరింత దిగజార్చవచ్చు. హ్యాంగోవర్ సమయంలో కడుపు సున్నితంగా మారుతుంది. భారీ, కారంగా లేదా వేయించిన ఆహారాలు హానికరం కావచ్చు. టోస్ట్, బిస్కెట్లు, గంజి లేదా క్రాకర్స్ వంటి సరళమైన, తేలికైన ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడంలో, కడుపును ఉపశమనం చేయడంలో సహాయపడతాయి. అదనంగా, కూరగాయల సూప్ కోల్పోయిన ఉప్పు, పొటాషియంను తిరిగి నింపుతుంది. తలనొప్పి లేదా శరీర నొప్పులు తీవ్రంగా ఉంటే, ఓవర్–ది–కౌంటర్ నొప్పి నివారణ మందులు కొంత ఉపశమనం కలిగించవచ్చు. కానీ వాటిని జాగ్రత్తగా వాడండి. ఆస్ప్రిన్, ఇబుప్రోఫెన్ కడుపు చికాకును పెంచుతాయి. ముఖ్యంగా శరీరం ఇప్పటికే మద్యం ప్రభావంలో ఉంటే.. పారాసెటమాల్‌ను మద్యంతో లేదా వెంటనే తీసుకోవడం వల్ల కాలేయం తీవ్రంగా దెబ్బతింటుంది. మందులు తీసుకునే ముందు జాగ్రత్త అవసరమని వైద్యులు సూచిస్తున్నారు. నిద్ర శరీరానికి అత్యుత్తమ వైద్యం. వీలైతే, మీ నూతన సంవత్సర వేడుక తర్వాత రోజు విశ్రాంతి తీసుకోండి. తగినంత నిద్ర పొందండి. దీర్ఘమైన, గాఢమైన నిద్ర శరీరానికి కోలుకోవడానికి సమయం ఇస్తుంది. హ్యాంగోవర్ లక్షణాలను క్రమంగా తగ్గిస్తుంది. తరచుగా, మీరు మేల్కొన్నప్పుడు, తలనొప్పి, అలసట చాలా వరకు పోతాయి. హ్యాంగోవర్ అనేది తక్షణమే నయం అయ్యేది కాదని అర్థం చేసుకోవడం ముఖ్యం. శరీరం కోలుకోవడానికి సమయం కావాలి. కాబట్టి, మీరు అతిగా శ్రమించకండి, పని లేదా బాధ్యతలను కొంతకాలం వాయిదా వేయకండి మరియు మీ శరీరం ఇచ్చే సంకేతాలను వినండి.

# బ్యాటింగే సన్ రైజర్స్ బలం.. లివింగ్ స్టోన్ రాకతో కమ్మిన్స్ సేన ప్లేయింగ్ 11 అదిరింది





**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు ప్లేయింగ్ 11పై ప్రస్తుతం తెలుగు క్రికెట్ ఫ్యాన్స్ ద ృష్టి నెలకొంది. జట్టులో ఎలాంటి పవర్ హిట్టర్ లు ఉన్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బౌలింగ్ లో అంత బలంగా కనిపించకపోయినా బ్యాటింగ్ లో మాత్రం దుమ్ములేపుతారు. దుర్భేధ్యమైన బ్యాటింగ్ తో ప్రత్యర్థులను దడ పుట్టించిన సన్ రైజర్స్ జట్టులో ఇంగ్లాండ్ విధ్వంసకర వీరుడు లియామ్ లివింగ్ స్టోన్ సన్ రైజర్స్ జట్టులో చేరడంతో కమ్మిన్స్ సేన మరింత పటిష్టంగా కనిపిస్తోంది. ఐపీఎల్ 2026 కి ముందు సన్ రైజర్స్ హైదరాబాద్ ప్లేయింగ్ 11 ఎలా ఉండబోతుందో ఇప్పుడు చూద్దాం..

ఐపీఎల్ 2026 మినీ ఆక్షన్ లో లివింగ్‌స్టోన్ ను సన్ రైజర్స్ హైదరాబాద్ రూ.13 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేశారు. మంగళవారం (డిసెంబర్ 16) అబుదాబి వేదికగా జరుగుతున్న మినీ వేలంలో మొదట అన్ సోల్డ్ గా మిగిలిపోయిన ఈ ఇంగ్లాండ్ వీరుడు.. చివర్లో భారీ ధరకు అమ్ముడుపోయాడు. దీంతో ఇప్పుడు సన్ రైజర్స్ ఫ్యాన్స్ తమ జట్టు ప్లేయింగ్ 11 ప్రకటిస్తున్నారు. ఓపెనర్లుగా ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ ఉన్నారు. హెడ్, అభిషేక్ 2026 ఐపీఎల్ లో మోస్ట్ డేంజరస్ ఓపెనింగ్ జోడీ. మూడో స్థానంలో సూపర్ ఫామ్ లో ఉన్న టీమిండియా క్రికెటర్ ఇషాన్ కిషాన్ బ్యాటింగ్ చేయనున్నాడు. టీమిండియా ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి నాలుగో స్థానంలో బరిలోకి దిగుతాడు.

క్లాసన్, లివింగ్ స్టోన్ రూపంలో మిడిల్ ఆర్డర్ బలంగా కనిపిస్తోంది. గత సీజన్ లో సత్తా చాటిన అనికేత్ వర్మ ఏడో స్థానంలో బ్యాటింగ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. హర్షల్ పటేల్, జయదేవ్ ఉనాద్కట్, పాట్ కమ్మిన్స్ ఫాస్ట్ బౌలర్లుగా ఉండడం ఖాయం. ఏకైక స్పిన్నర్ గా జీషాన్ అన్సారీ జట్టులో ఉంటాడు. ఫాస్ట్ బౌలర్ శివమ్ మావి ఇంపాక్ట్ ప్లేయర్ గా ఆడే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత రెండు సీజన్ లలో బ్యాటింగ్ లో పరుగుల వరద పారించిన హైదరాబాద్ జట్టుకు లివింగ్ స్టోన్ చేరడంతో ఈ సారి తమ జట్టు 350 పైగా కొడుతుందని ఫ్యాన్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. జట్టులో టాప్-6 బ్యాటర్లు అందరూ కూడా అంతర్జాతీయ క్రికెట్ ఆడిన వారే కావడం విశేషం.

**సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేయింగ్ 11 (అంచనా):**

ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషాన్, నితీష్ కుమార్ రెడ్డి, హెన్రిచ్ క్లాసన్, లియామ్ లివింగ్ స్టోన్, అనికేత్ వర్మ, ప్యాట్ కమ్మిన్స్,హర్షల్ పటేల్, జయదేవ్ ఉనాద్కట్, జీషాన్ అన్సారీ, శివమ్ మావి (ఇంపాక్ట్)

**ఐపీఎల్ 2026 సన్‌రైజర్స్ హైదరాబాద్ పూర్తి జట్టు:**

లియామ్ లివింగ్‌స్టోన్: రూ. 13 కోట్లు
జాక్ ఎడ్వర్డ్స్: రూ.3 కోట్లు
సలీల్ అరోరా: రూ.1.50 కోట్లు
శివం మావి: రూ.75 లక్షలు
శివాంగ్ కుమార్: రూ.30 లక్షలు
షకీబ్ హుస్సేన్: రూ.30 లక్షలు
ఓంకార్ తుకారాం తర్మలే: రూ.30 లక్షలు
అమిత్ కుమార్: రూ.30 లక్షలు
ప్రఫుల్ హింజ్: రూ.30 లక్షలు
క్రెయిన్స్ ఫులేట్రా: రూ.30 లక్షలు
పాట్ కమ్మిన్స్ (కెప్టెన్
ట్రావిస్ హెడ్,అభిషేక్ శర్మ, అనికేత్ వర్మ
ఆర్. స్మరన్, ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్
నితీష్ కుమార్ రెడ్డి, హర్ష్ దుబే, కమిందు మెండిస్
హర్షల్ పటేల్, బ్రైడాన్ కార్స్, జయదేవ్ ఉనద్కట్
ఎషాన్ మలింగ, జీషన్ అన్సారీ

# పాకిస్థాన్‌తో పాటు ఆ మూడు జట్లు సెమీస్‌కు వెళ్తాయి.. దిగ్గజ క్రికెటర్ జోస్యం



**హైదరాబాద్ పెన్ పవర్:** 2026 టీ20 వరల్డ్ కప్ ను భారత్, శ్రీలంకలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. 2026 ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. టోర్నమెంట్ లో భాగంగా తొలి మ్యాచ్ ఫిబ్రవరి 7న పాకిస్తాన్- నెదర్లాండ్ మధ్య జరగుతుంది. వరల్డ్ కప్ కు నెల సమయం మాత్రమే ఉంది. ఇప్పటికే టీమిండియాతో పాటు మరికొన్ని జట్లు వరల్డ్ కప్ కు తమ స్క్వాడ్ ను ప్రకటించేశాయి. వరల్డ్ కప్ చరిత్రలో తొలిసారి 20 జట్లు పోటీ పడుతుండడంతో ఈ మెగా టోర్నీకి భారీ హైప్ నెలకొంది. ఈ వరల్డ్ కప్ లో సెమీ ఫైనల్ కు చేరుకునే జట్లు ఏవో పాకిస్థాన్ దిగ్గజ పేసర్ వసీం అక్రమ్ తన అంచనా చెప్పాడు.

**పాకిస్థాన్:**

వసీం అక్రమ్ తమ సొంత దేశం పాకిస్థాన్ సెమీస్ కు చేరుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశాడు. 2009 తర్వాత పాకిస్థాన్ వరల్డ్ కప్ ఫైనల్ కు చేరుకోవడంలో విఫలమైంది. ఈ సారి కూడా అండర్ డాగ్ గా బరిలోకి దిగుతుంది. సల్మాన్ అఘా కెప్టెన్సీలోని పాకిస్థాన్ పర్వాలేదనిపించేలా ఉంది. సూపర్-8 కు చేరుకోవడం ఈజీ అయినప్పటికీ టాప్-4 లో నిలవడం కష్టమనే చెప్పుకోవాలి. 2007లో ఫైనల్ కు చేరుకున్న పాకిస్థాన్.. 2009లో తొలిసారి టీ20 వరల్డ్ కప్ టైటిల్ గెలుచుకుంది.

**ఇండియా:**

అక్రమ్ భారత జట్టు సెమీస్ కు వెళ్తుందని అంచనా వేశాడు. టీ20 వరల్డ్ కప్ టీమిండియా హాట్ ఫేవరేట్ గా బరిలోకి దిగనుంది. సొంతగడ్డ కావడం.. జట్టు బలంగా ఉండడం.. గత రెండేళ్లుగా పొట్టి ఫార్మాట్ లో ఒక్క సిరీస్ కూడా ఓడిపోకుండా జైత్రయాత్ర కొనసాగించడం లాంటి అంశాలు టీమిండియా ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నాయి. స్థాయికి తగ్గట్టు ఆడితే సూర్యసేన ఫైనల్ కు చేరుకోవడం పెద్ద కష్టం కాకపోవచ్చు.

**ఆస్ట్రేలియా:**

మిచెల్ మార్ష్ కెప్టెన్సీలోని ఆస్ట్రేలియా జట్టు సెమీస్ కు చేరుకుంటుందని అక్రమ్ జోస్యం చెప్పాడు. ఇటీవలే వరల్డ్ కప్ కోసం ప్రకటించిన ఆస్ట్రేలియా టీ20 స్క్వాడ్ పటిష్టంగా కనిపిస్తోంది. ఇండియా తర్వాత ఫేవరేట్ గా ఈ టోర్నీలో అడుగు పెడుతోంది. అంచనాలు అందుకుంటే ఆసీస్ కు టాప్-4లో నిలవడం పెద్ద కష్టం కాకపోవచ్చు. ఐసీసీ టోర్నీల్లో బలమైన రికార్డ్.. ఆసీస్ కు ఊరటనిస్తోంది. 2021లో టీ20 వరల్డ్ కప్ గెలుచుకున్న ఆసీస్ మరో టైటిల్ పై కన్నేసింది.

**సౌతాఫ్రికా:**

అక్రమ్ చెప్పిన నాలుగు జట్లలో సౌతాఫ్రికా కూడా ఉంది. సఫారీలు సెమీస్ కు చేరుకుంటాయని ఈ పాక్ దిగ్గజం అంచనా వేశాడు. చివరిసారిగా జరిగిన టీ20 వరల్డ్ కప్ లో సౌతాఫ్రికా రన్నరప్ గా నిలిచింది. ఇప్పటివరకు ఐసీసీ టీ20 వరల్డ్ కప్ గెలుచుకొని సౌతాఫ్రికా జట్టు తొలిసారి ఆ కలను సాకారం చేసుకోవాలని ఆరాటపడుతుంది. మార్కరం కెప్టెన్సీలోని సౌతాఫ్రికా జట్టు పటిష్టంగా కనిపిస్తోంది.

**ప్లేయింగ్ 11 అదిరింది**

ఈసారి ఈ మెగా టోర్నీలో 20 జట్లు తలపడనున్నాయి. భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, వెస్టిండీస్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వే, ఐర్లాండ్, ఇంగ్లాండ్, నెదర్లాండ్స్, ఇటలీ, నేపాల్, పాకిస్థాన్ జట్లు టోర్నమెంట్ లో భాగం కానున్నాయి.

భారత్‌లో జరిగే మ్యాచ్ లు 5 స్టేడియాల్లో జరుగుతాయి. అహ్మదాబాద్, దిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబయి స్టేడియాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఇక శ్రీలంక లో 3 వేదికల్లో నిర్వహించనున్నారు. ప్రారంభ, ఫైనల్ మ్యాచ్‌లు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో నిర్వహించనున్నారు.

# న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు పాండ్య, బుమ్రా ఔట్.. కారణమిదే!

**హైదరాబాద్ పెన్ పవర్:** జనవరి 11 నుంచి న్యూజిలాండ్ తో జరగబోయే మూడు మ్యాచ్ ల వన్డే సిరీస్ కు టీమిండియా స్టార్ ప్లేయర్స్ హార్దిక్ పాండ్య, జస్ప్రీత్ బుమ్రా దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇద్దరూ ప్రస్తుతం పూర్తి ఫిట్ గా ఉన్నప్పటికీ వన్డేలకు రెస్ట్ ఇవ్వాలని బీసీసీఐ భావిస్తోంది. 2026 ఫిబ్రవరిలో టీ20 వరల్డ్ కప్ కు ముందు పని భారం ద ృష్టిలో ఉంచుకొని పాండ్య, బుమ్రాలను కేవలం టీ20 మ్యాచ్ లనే ఆడించాలనే ఆలోచనలో బీసీసీఐ ఉన్నట్టు సమాచారం. వన్డేలకు దూరంగా ఉన్నా.. కివీస్ తో జరగబోయే ఐదు మ్యాచ్ ల టీ20 సిరీస్ కు వీరిద్దరూ అందుబాటులో ఉండడం గ్యారంటీ.

**పాండ్యకు గాయాల బెడద:**

ఆసియా కప్ లో ఫైనల్ కు ముందు మోకాలి గాయంతో ఇబ్బంది పడిన పాండ్య పాకిస్థాన్ తో జరిగిన తుది సమరానికి దూరమయ్యాడు. గాయం నుంచి పూర్తిగా కోలుకోకపోవడంతో ఆ తర్వాత జరిగిన ఆసీస్ సిరీస్ కు అందుబాటులో లేడు. సర్జరీ నుంచి తప్పించుకున్న పాండ్య ఇటీవలే సౌతాఫ్రికాతో జరిగిన 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ ఆడి అదుతేంగా రాణించాడు. వరుస గాయాలు పాండ్యను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఆల్ రౌండర్ గా పాండ్య సేవలు టీమిండియా చాలా కీలకం. టీ20 వరల్డ్ కప్ ముగిసేవరకు బీసీసీఐ పాండ్యను కేవలం టీ20లకే పరిమితం చేయనున్నారు. దీంతో వన్డే సిరీస్ ఆడకపోయినా టీ 20 సిరీస్ లో కనిపించనున్నాడు.


**బుమ్రాకు రెస్ట్:**

ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్ ఆడిన బుమ్రా.. ఆ తర్వాత సౌతాఫ్రికాతో రెండు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ఆడాడు. రెండో టెస్ట్ ముగిసిన వెంటనే వన్డే సిరీస్ కు రెస్ట్ తీసుకున్న బుమ్రా ఆ తర్వాత సౌతాఫ్రికాతో జరిగిన 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ ఆడాడు. ప్రస్తుతం భారత జట్టులో బుమ్రా ప్రధాన బౌలర్. ఇండియాలో జరగబోయే ఈ మెగా ఈవెంట్ బుమ్రా ఆడడం చాలా కీలకం. పని భారం కారణంగా బుమ్రాకు రెస్ట్ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ ఫాస్ట్ బౌలర్ ను వరల్డ్ కప్ ముందు వన్డేలు ఆడిస్తే బుమ్రా అలసిపోతారు. కాబట్టి వన్డేలకు బుమ్రాను ఆడించి బీసీసీఐ రిస్క్ చేయాలని భావించడం లేదు.

ఇండియా, న్యూజిలాండ్ జట్ల మధ్య జనవరి 11న తొలి వన్డే జరగనుంది. వడోదర ఈ మ్యాచ్ కు ఆతిథ్యమిస్తోంది. కొత్త సంవత్సరంలో టీమిండియా ఆడబోయే తొలి సిరీస్ ఇదే కావడంతో ఈ మెగా సిరీస్ కు భారీ హైప్ నెలకొంది. సొంతగడ్డపై జరుగుతుండడంతో ఈ సిరీస్ లో భారత జట్టు హాట్ ఫేవరేట్ గా బరిలోకి దిగుతుంది. మూడు మ్యాచ్ ల వన్డే సిరీస్ తర్వాత టీమిండియా 5 టీ20 మ్యాచ్ ల సిరీస్ ఆడుతుంది.

# సుకుమార్ సినిమాకు చరణ్ టార్గెట్?







టాలీవుడ్ లో ఉన్న టాలెంటెడ్ అండ్ స్టార్ డైరెక్టర్లలో సుకుమార్ కూడా ఒకరు. తన సినిమాలతో ఆడియన్స్ ను మెప్పించే సుకుమార్ పుష్ప, పుష్ప2 సినిమాలతో దేశ వ్యాప్తంగా విపరీతమైన క్రేజ్ ను సొంతం చేసుకున్నారు. ఈ రెండు సినిమాల కోసం సుకుమార్ తన కెరీర్లో చాలా సమయాన్నే వెచ్చించారు. టైమ్ తీసుకున్నా సరే దానికి తగ్గ ఫలితాన్ని ఆ సినిమాలతో సుకుమార్ అందుకున్నారు.

**సుకుమార్ మూవీ కోసం రెడీ అవుతున్న చరణ్**

అల్లు అర్జున్ తో పుష్ప, పుష్ప2 సినిమాలు చేసి మంచి డిమాండ్ ఏర్పరచుకున్న సుకుమార్ తన తర్వాతి సినిమాను మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో చేయడానికి రెడీ అవుతున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వచ్చింది. మరోవైపు చరణ్ కూడా తాను ప్రస్తుతం చేస్తున్న పెద్ది సినిమాను పూర్తి చేసి, సుకుమార్ సినిమాను చేయానికి సిద్ధమవుతున్నారు.

**జులై లేదా ఆగస్టులో మొదలవనున్న షూటింగ్**

సుకుమార్, రామ్ చరణ్ కలయికలో గతంలో రంగస్థలం అనే సినిమా వచ్చి అది బ్లాక్ బస్టర్ గా నిలిచిన సంగతి తెలిసిందే. అలాంటి వారిద్దరి కలయికలో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ మూవీపై అందరికీ విపరీతమైన అంచనాలున్నాయి. చరణ్ కెరీర్లో ఈ ప్రాజెక్టు 17వ సినిమాగా తెరకెక్కుతుండగా, ఈ మూవీ షూటింగ్ జులై లేదా ఆగస్ట్ నెలల్లో స్టార్ట్ అవనున్నట్టు తెలుస్తోంది.

**ఏడాది లోపే పూర్తి చేయాలని టార్గెట్**

అయితే ఈ ప్రాజెక్టు గురించి ఇప్పుడో ఇంట్రెస్టింగ్ అప్డేట్ తెలుస్తోంది. ఈ సినిమాను రామ్ చరణ్ సంవత్సరం లోపే పూర్తి చేయాలనుకుంటున్నారని టాక్ వినిపిస్తోంది. ఏడాది కంటే ఎక్కువ టైమ్ పట్టే సినిమాలను ఇకపై చేయడానికి రామ్ చరణ్ ఆసక్తి చూపడం లేదని, సినిమాలు ఎక్కువ చేయాలనే ఉద్దేశంతోనే చరణ్ ఈ డెసిషన్ తీసుకున్నారని అంటున్నారు. గేమ్ ఛేంజర్ కోసం కెరీర్లో ఎంతో టైమ్ ను వృధా చేసుకున్న చరణ్ ఇకపై అలాంటి తప్పులు చేయకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. అదే నిజమైతే సుకుమార్ సినిమా నెక్ట్స్ ఇయర్ ఆగస్ట్ కు రిలీజయ్యే ఛాన్సుంది. మరి ఈ వార్తల్లో నిజమెంతన్నది తెలియాల్సి ఉంది.

**మార్చి 27న పెద్ది రిలీజ్**

ఆర్సీ17 ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ ను పూర్తి చేసిన సుకుమార్, ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ లో బిజీగా ఉన్నారని, ఈ సినిమాలో రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటించనున్నారని టాక్ వినిపిస్తోంది. ఇక పెద్ది విషయానికొస్తే బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీలో జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తుండగా మార్చి 27న పెద్ది ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com